## మైనర్‌కు మద్యం సరఫరా.. కంపెనీపై కేసు నమోదు

న్యూస్ డెస్క్, 03 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): 15 సంవత్సరాల బాలుడు ఫుల్ గా మద్యం తాగి.. 7వ అంతస్తు నుంచి పడిపోయి ప్రాణాలు కోల్పోవడం సంచలనంగా మారింది. ఈ షాకింగ్ ఘటన బెంగళూరు నగరంలోని రాజరాజేశ్వరి నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. మైనర్ బాలుడికి నిబంధనలకు విరుద్ధంగా మద్యం సరఫరా చేసినట్లు గుర్తించారు. దీంతో ఒక ప్రైవేటు కంపెనీ యజమానులు, సిబ్బందిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

ఈ ఘటనపై పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రాజరాజేశ్వరి నగర్ పరిధిలోని డాక్టర్ విష్ణువర్ధన్ రోడ్డులో ఉన్న ఒక అపార్ట్‌మెంట్‌లో నివసించే 15 ఏళ్ల బాలుడు, జనవరి 31 రాత్రి సుమారు 9:40 గంటల సమయంలో తన అపార్ట్‌మెంట్ 7వ అంతస్తు నుంచి పడిపోయాడు. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలైన బాలుడు అక్కడికక్కడే మృతి చెందాడు. దీనిపై సమాచారం అందుకున్న పోలీసులు ప్రాథమికంగా ప్రమాదవశాత్తు మరణంగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

పోలీసుల దర్యాప్తులో షాకింగ్ విషయాలు

మొదట ప్రమాదంగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసిన పోలీసుల విచారణలో విస్తుపోయే విషయాలు బయటపడ్డాయి. పోలీసులు మృతుడి స్నేహితులను విచారించి, సీసీటీవీ దృశ్యాలను పరిశీలించగా.. ఘటన జరిగిన రోజున సదరు మైనర్ బాలుడు తన స్నేహితులతో కలిసి అదే ప్రాంతంలోని ఒక కంపెనీకి చెందిన సంస్థలో మద్యం సేవించడం తో పాటు ధూమపానం చేసినట్లు పోలీసులు గుర్తించారు.

మైనర్ అని తెలిసి కూడా అతనికి మద్యం సరఫరా చేయడంపై పోలీసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం మైనర్లకు మద్యం విక్రయించడం చట్టరీత్యా నేరం కావడంతో పోలీసులు సంబంధిత కంపెనీ యజమానులు, అక్కడి సిబ్బందిపై కఠిన చర్యలకు ఉపక్రమించారు. వారిపై జువైనల్ జస్టిస్ (జేజే) యాక్ట్ మరియు కర్ణాటక ఎక్సైజ్ చట్టంలోని నిబంధనల ప్రకారం కేసు నమోదు చేశారు. ప్రస్తుతం పోలీసులు ఈ కేసును అన్ని కోణాల్లోనూ విచారిస్తున్నారు.

## అమ్మ ఒంటరి అవుతుందన్న ఆవేదన.. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ బలవన్మరణం


న్యూస్ డెస్క్, 03 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): తాను పెళ్లి చేసుకుంటే ఎక్కడ తన తల్లి ఒంటరిదైపోతుంది.. తనను చూసుకునేవారెవరనే అమాయకపు ఆలోచన ఓ ఉజ్వల భవిష్యత్తు ఉన్న యువతిని బలితీసుకుంది. హుస్సేన్ సాగర్ లో దూకి సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ విజయలక్ష్మి ఆత్మహత్య చేసుకున్న ఘటన నగరంలో తీవ్ర విషాదాన్ని నింపింది. వివరాల్లోకి వెళితే... ఆదిలాబాద్ జిల్లా భైంసా కు చెందిన విజయలక్ష్మి (26) తన తల్లితో కలిసి కూకట్‌పల్లిలోని మోతినగర్ లో నివాసం ఉంటోంది. తండ్రి మరణించడంతో తల్లికి తానై సర్వస్వంగా ఉంటూ ఓ ప్రైవేట్ కంపెనీలో రూ.లక్ష జీతంతో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తోంది. తల్లి అనారోగ్యంతో ఉండటంతో విజయలక్ష్మి ఆమెను కంటికిరెప్పలా చూసుకునేది. ఈ క్రమంలో బంధువులు ఆమెకు పెళ్లి సంబంధాలు చూడటం మొదలుపెట్టారు. అయితే వచ్చిన వారికి వివాహం అయ్యాక తల్లి కూడా తనతో పాటే ఉంటుందని కండీషన్ పెట్టడంతో ఒక్క సంబంధం కూడా ఖాయం కావడం లేదు.

గూగుల్ సెర్చ్ హిస్టరీ చూసి పోలీసులు షాక్..

తాను పెళ్లి చేసుకుని వెళ్లిపోతే అనారోగ్యంతో ఉన్న తల్లి ఒంటరై పోతుందని విజయలక్ష్మి తీవ్ర మనస్తాపానికి గురైంది. గత కొన్ని రోజులుగా ఈ విషయంపై ఆమె తీవ్రంగా మదనపడేదని బంధువులు తెలిపారు. ఆ ఆందోళనలోనే ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకుంది. పోలీసులు ఆమె ల్యాప్‌టాప్‌ను పరిశీలించగా ఆత్మహత్య ఎలా చేసుకోవాలని గూగుల్ లో సెర్చ్ చేసినట్లుగా తేలింది. ఈ మేరకు గత నెల 31న విజయలక్ష్మి ఓ ర్యాపిడో బైక్‌ను బుక్ చేసుకుని ట్యాంక్‌బండ్ చేరుకుంది. అక్కడ అన్నమయ్య విగ్రహం వద్ద దిగి ఎవరూ గమనించని సమయంలో హుస్సేన్‌సాగర్‌లో దూకేసింది. అప్పటి నుంచి ఆమె కోసం కుటుంబ సభ్యులు గాలిస్తున్నారు. అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేయగా.. తాజాగా హుస్సేన్ సాగర్‌లో ఓ మృతదేహం లభ్యమైంది. బంధువుల సాయంతో అది విజయలక్ష్మిదేనని పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు.

## తెలంగాణలో పెరగనున్న భూముల ధరలు రేవంత్ సర్కార్ మరో కీలక నిర్ణయం

మొదటి పేజీ తరువాయి



జీహెచ్ఎంసీ కోర్ అర్బన్ ప్రాంతాన్ని 12 జోన్లుగా విభజించింది. వాటిలో 60 సర్కిళ్లు, 300 డివిజన్లు ఏర్పాటు చేసింది. ఈ మార్పులను అనుసరించి ఆయా సర్కిళ్ల వారీగా భూముల వాస్తవిక విలువపై ఒక నివేదిక ఇవ్వాలని ప్రభుత్వం స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖకు సూచించినట్లు తెలిసింది. మరోవైపు రాష్ట్రంలో సబ్ రిజిస్ట్రార్, జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయాలకు సంబంధించి చాలాకాలంగా ఎలాంటి మార్పులు చేపట్టలేదు. ప్రస్తుతం కోర్ అర్బన్ మార్పుల కారణంగా వీటికి సంబంధించి కూడా సంస్కరణలు చేపట్టే అవకాశాలున్నట్లు అధికార వర్గాలు వెల్లడిస్తున్నాయి. రాబడి అధికంగా ఉండే ప్రాంతాలను కలుపుతూ కొత్తగా రిజిస్ట్రార్ కార్యాలయాలు ఏర్పాటుచేసే అవకాశాలున్నాయని చెబుతున్నారు.

ఇక రేవంత్ సర్కార్ రిజిస్ట్రేషన్ల శాఖలో పారదర్శకతను పెంచడానికి, ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి మరో కీలక నిర్ణయం తీసుకుంది. సమీకృత సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. ఇప్పటికే మంత్రి పొంగులేటి పలు ప్రాంతాల్లో వీటి ఏర్పాటుకు భూమి పూజ సైతం చేసారు. ఈ విధానంలో భాగంగా.. పలు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలను ఒకే చోట చేర్చి కార్పొరేట్ తరహాలో అత్యాధునిక భవన సముదాయాలను ఒకే చోట ఉండే విధంగా నిర్మిస్తున్నారు. ప్రతి జిల్లాలోనూ ఇవి ఏర్పాటు కానున్నాయి. ఈ సమీకృత ఆఫీసుల్లోనే మ్యారేజ్ రిజిస్ట్రేషన్ల కోసం మినీ మ్యారేజ్ హాల్స్, గర్భిణుల కోసం ఫీడింగ్ రూమ్స్, వృద్ధులు, వికలాంగులకు ప్రత్యేక వెయిటింగ్ హాల్స్ వంటి ఆధునిక వసతులు కల్పిస్తున్నారు.

## విద్యార్థిపై విరిగిన బెత్తం.. ఉపాధ్యాయుడి పై కేసు

న్యూస్ డెస్క్, 03 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో ఓ ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయుడు విద్యార్థిపై పైశాచికత్వం ప్రదర్శించాడు. తాను ఉపాధ్యాయుడినన్న సంగతి మరచి విద్యార్థిపై ప్రతాపం చూపాడు. బెత్తెంకు పని చెప్పి చిన్నారిని గాయపరిచాడు. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ సంఘటనలో జహీరాబాద్ లోని బండెల్లి నగర్‌కు చెందిన విద్యార్థి సయ్యద్ జాన్ గాయపడ్డాడు. పట్టణంలోని వతన్బాగ్ లో గల ఓ ప్రైవేటు పాఠశాలలో జహీరాబాద్‌లోని బండెల్లి నగర్ కు చెందిన సయ్యద్ ఫైజాన్ అనే విద్యార్థి 8వ తరగతి చదువుతున్నాడు.

జనవరి 31న ఓ ఉపాధ్యాయుడు సయ్యద్ ఫైజాన్ అనే విద్యార్థిపై బెత్తం విరగొట్టాడు. దీంతో తల, వీపు, తొడ, రెట్టలపై బలంగా కొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. దీంతో కుటుంబ సభ్యులు అదే రోజు పోలీసులకు, జిల్లా విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఇప్పటివరకు యాజమాన్యంపై, విద్యార్థిని కొట్టిన ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోలేదని విద్యార్థి కుటుంబ సభ్యులు మహ్మద్ తాహెర్ తో పాటు విద్యార్థి సంఘాల నాయకులు పేర్కొంటున్నారు. ఈ విషయమై ఎస్ఐ. వినయ్ కుమార్ తో ప్రస్తావించగా ఉపాధ్యాయుడిపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

## సింగరేణిని కేసీఆర్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీగా మార్చారు.. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు

న్యూస్ డెస్క్, 03 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): తెలంగాణ ను లూటీ చేసిన కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రెండూ దొందూదొందేనని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. ఇవాళ హైదరాబాద్‌లోని పార్టీ ప్రధాన కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. దశాబ్దాలుగా ప్రజలను మోసం చేస్తున్న ఆ రెండు పార్టీలకు బీజేపీ ని విమర్శించే నైతిక హక్కు లేదని వ్యాఖ్యానించారు. అన్ని రకాలుగా రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని మండిపడ్డారు. నాడు ఒక కుటుంబం దోచుకుంటే.. నేడు దోచుకున్న సొమ్ము కోసం మరో ఫ్యామిలీ కొట్లాడుతోందని అన్నారు. ఇక మంత్రులైతే విచ్చలవిడిగా వాటాల కోసం కయ్యానికి కాలుదువ్వుతున్నారని పేర్కొన్నారు.

సింగరేణికి తీరని అన్యాయం చేశారు..

కానీ, ఒక్కసారి బీజేపీకి అధికారమిస్తే మా పాలన ఏంటో చూపిస్తామని ఆయన అన్నారు. ఎప్పటికైనా తెలంగాణకు రక్షణ బీజేపీయేనని తెలిపారు. అదేవిధంగా సింగరేణి పాలనా వ్యవస్థలో మార్పులు రావాలన్నారు. ఆ సంస్థపై కేంద్రానికి ఎలాంటి అధికారాలు లేవని క్లారిటీ ఇచ్చారు. సింగరేణికి రాష్ట్రం నుంచి రూ. 51 వేల కోట్ల బకాయిలు రావాల్సి ఉందని అన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు సింగరేణికి తీరని అన్యాయం చేశాయని తెలిపారు. సింగరేణిని గత ప్రభుత్వం కేసీఆర్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీగా మార్చారని ఎద్దేవా చేశారు. దీనివల్ల ప్రస్తుతం సింగరేణిలో పనిచేస్తున్న ఉద్యోగుల భవిష్యత్తు అంధకారంలోకి వెళ్లే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. నరేంద్ర మోదీని గద్దె దించుతామని కమ్యూనిస్టులు స్టేట్‌మెంట్లు ఇవ్వడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. ఉన్న ఒక్క ఎంపీతో అది సాధ్యమా అని ప్రశ్నించారు. ముందు కమ్యూనిస్టులు తమ పార్టీని కాపాడుకుంటే బెటర్ అని కిషన్ రెడ్డి చురకలంటించారు.

## ఐ ప్యాక్ ప్రాంగణంలో సోదాల వ్యవహారం.. ఈడీ పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ వాయిదా

మొదటి పేజీ తరువాయి

అదేవిధంగా ఐ-ప్యాక్ కార్యాలయంలో దర్యాప్తుకు వెళ్లిన ఈడీ అధికారులపై పశ్చిమ బెంగాల్ పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌పై సుప్రీంకోర్టు స్టే విధించింది. దీంతో ఈడీ అధికారులపై ప్రస్తుతానికి ఎలాంటి పోలీసు చర్యలు తీసుకునే అవకాశం లేదు.

ఎవిడెన్స్ భద్రపరచాలని ఆదేశాలు..

ఐ-ప్యాక్ కార్యాలయంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉన్న సీసీ టీవీ ఫుటేజీని భద్రపరచాలని బెంగాల్ ప్రభుత్వాన్ని సుప్రీం కోర్టు ఆదేశించింది. ఈ ఫుటేజీ సోదాల సమయంలో అసలు ఏం జరిగిందనే అంశాన్ని నిర్ధారించడంలో కీలకం కానుంది. ఈ కేసును కోల్‌కతా హైకోర్టులోనే విచారించాలని బెంగాల్ ప్రభుత్వం చేసిన వాదనను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. ఈ వివాదంలో రాజ్యాంగపరమైన కీలక అంశాలు ముడిపడి ఉన్నాయని, అందుకే తామే నేరుగా విచారణ చేపడుతున్నామని ధర్మాసనం ఇప్పటకే స్పష్టం చేసింది. కానీ, తాము చట్టబద్ధంగా సోదాలు నిర్వహిస్తుంటే పశ్చిమ బెంగాల్ రాష్ట్ర యంత్రాంగం, పోలీసులు కలిసి తమను అడ్డుకున్నారని ఈడీ వాదిస్తోంది. మరో వైపు ఈడీ అధికారులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారని, అందుకే చర్యలు తీసుకున్నామని రాష్ట్ర ప్రభుత్వం బదులిస్తోంది.

## భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం.. రాజ్యసభలో జేపీ నడ్డా కీలక ప్రకటన

మొదటి పేజీ తరువాయి

ట్రంప్ - మోదీ మధ్య స్నేహబంధం

సోమవారం సాయంత్రం తర్వాత అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై సుంకాల తగ్గింపు గురించి, ప్రధాని మోడీని తన 'నిజమైన మిత్రుడు' అని పేర్కొంటూ ఎక్స్ వేదికగా చేసిన ట్వీట్లను నడ్డా ప్రస్తావించారు. దీనికి ప్రతిస్పందనగా ప్రధాని మోడీ కూడా ట్రంప్‌కు ధన్యవాదాలు తెలుపుతూ, వాణిజ్య సంబంధాల బలోపేతం పై ట్వీట్ చేశారని ఆయన సభకు వివరించారు.

ప్రతిపక్షాల తీరుపై మండిపాటు

ప్రభుత్వం అన్ని వివరాలను బహిర్గతం చేయడానికి, చర్చకు సిద్ధంగా ఉన్నప్పటికీ, కాంగ్రెస్, ఇండి కూటమి సభ్యులు సభలో ఆందోళన చేయడం సరైన పద్ధతి కాదని ఈ సందర్భంగా జేపీ నడ్డా విమర్శించారు. ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న ఆరోపణలు వారి నిరాశ ను ప్రతిబింబిస్తున్నాయని ఆయన వ్యాఖ్యానించారు. అలాగే ఒప్పందంలోని ప్రతి చిన్న అంశాన్ని ప్రభుత్వం నేడు సభ ముందు ఉంచుతుందని, కాబట్టి ప్రతిపక్షాలు సహకరించాలని ఆయన కోరారు.

## మీ ఆటలు ఇక్కడ సాగనివ్వం.. వాట్సాప్‌కు సుప్రీంకోర్టు వార్నింగ్

మొదటి పేజీ తరువాయి




మా దేశ ప్రజల గోప్యతతో మీరు ఆటలాడలేరు. మా డేటాలో సింగిల్ డిజిట్ కూడా పంచుకునేందుకు మేము అనుమతించమని స్పష్టం చేశారు. భారత చట్టాలను పాటించడం ఇష్టం లేకపోతే ఈ దేశం విడిచిపెట్టవచ్చని సీరియస్ కామెంట్స్ చేశారు.

కేసు నేపథ్యం: వాట్సాప్ 2021 గోప్యతా విధాన నవీకరణను పరిశీలిస్తూ కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) నవంబర్ 2024లో జారీ చేసిన ఉత్తర్వుల నుండి ఈ వివాదం తలెత్తింది. మార్కెట్‌లో తన ఆధిపత్యాన్ని ఉపయోగించి వినియోగదారులను కొత్త గోప్యతా విధానాన్ని తప్పనిసరిగా అంగీకరించేలా వాట్సాప్ ఒత్తిడి తీసుకువచ్చిందని సీసీఐ పేర్కొంది. వాట్సాప్ మెసేజింగ్ సేవలను కొనసాగించాలంటే మెటా ఇతర ప్లాట్‌ఫార్మ్‌లతో డేటా పంచుకోవడానికి అనుమతి ఇవ్వాల్సిందేనని వినియోగదారులకు తెలిపిందని సీసీఐ ఆక్షేపించింది. ఈ చర్య పోటీ చట్టానికి విరుద్ధమని భావించి రూ.213 కోట్ల జరిమానా విధిస్తూ ఆదేశించింది. ఈ ఉత్తర్వును మెటా, వాట్సాప్ 2025 జనవరిలో సుప్రీంకోర్టులో సవాలు చేశాయి. 2025 నవంబర్‌లో న్యాయ ట్రైబ్యునల్ వాట్సాప్ డేటా షేరింగ్‌పై ఐదేళ్ల నిషేధాన్ని రద్దు చేసింది. అయితే రూ.213 కోట్ల జరిమానాను మాత్రం యథాతథంగా ఉంచింది. తాజాగా ఇవాళ విచారణ జరిపిన ధర్మాసనం మెటా తీరుపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసింది.

## నల్లగొండ జిల్లాలో దారుణం..

### లిఫ్ట్ ఇచ్చిన కారు యజమానిపై కత్తితో దాడి

మొదటి పేజీ తరువాయి

అయితే, కారు చిట్యాల పరిసర ప్రాంతాలకు చేరుకోగానే, వెనుక సీట్లో కూర్చున్న దుండగుడు అకస్మాత్తుగా తన వద్ద ఉన్న కత్తిని తీసి ఇమ్రాన్‌పై దాడి చేశాడు. ఇమ్రాన్ మెడ, శరీర భాగాలపై విచక్షణారహితంగా పొడిచి, అతని వద్ద ఉన్న సెల్‌ఫోన్, నగదును లాక్కోవడానికి ప్రయత్నించాడు. తీవ్రంగా గాయపడిన ఇమ్రాన్ నిందితుడిని ధైర్యంగా ఎదర్కొనడంతో భయపడిన దుండగుడు అక్కడి నుంచి పారిపోయాడు.

రక్తపు మడుగులో ఉన్న ఇమ్రాన్‌ను గమనించిన స్థానికులు వెంటనే 108 సిబ్బందికి సమాచారం అందించారు. వారు ఘటనా స్థలానికి చేరుకుని ప్రాథమిక చికిత్స అనంతరం అతడిని నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. ప్రస్తుతం ఇమ్రాన్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని, పారిపోయిన నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారిపై ఉన్న సీసీటీవీ ఫుటేజీని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు..

## ఘోర రోడ్డు ప్రమాదం.. 100 అడుగుల లోయలో పడ్డ ఆర్టీసీ బస్సు

మొదటి పేజీ తరువాయి

ఈ విషాద ఘటన పై ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన డెహ్రాడూన్ జిల్లా మేజిస్ట్రేట్‌తో ఫోన్ ద్వారా మాట్లాడి, సహాయక చర్యలపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. అలాగే ఈ ప్రమాదంలో గాయపడిన వారికి చికిత్స అందించేందుకు సమీపంలోని అన్ని మెడికల్ సెంటర్లను 'హై అలర్ట్' మోడ్‌లో ఉంచాలని సీఎం ఆదేశించారు. అలాగే పరిస్థితి విషమంగా ఉన్న క్షతగాత్రులకు మెరుగైన చికిత్స కోసం అవసరమైతే హెలికాప్టర్ ద్వారా పెద్ద ఆస్పత్రులకు తరలించాలని సీఎం అధికారులను ఆదేశించారు.

ప్రమాదానికి గల కారణాలు..

కాగా ఈ ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. అయితే, మంచు- మూల మలుపు వద్ద డ్రైవర్ నియంత్రణ కోల్పోవడం వల్ల ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చని ప్రాథమికంగా భావిస్తున్నారు. క్షతగాత్రులను వెలికితీసే ప్రక్రియ ఇంకా కొనసాగుతోంది. గతేడాది ఇలాంటి ఘోర ప్రమాదాల్లో మృతుల సంఖ్య ఎక్కువగా ఉన్న నేపథ్యంలో, ఈసారి రెస్క్యూ ఆపరేషన్‌ను ప్రభుత్వం అత్యంత వేగంగా నిర్వహిస్తోంది.

## హైదరాబాద్‌లో మహిళ దారుణ హత్య.. అనుమానాస్పదంగా సీసీ టీవీ ఫుటేజ్

న్యూస్ డెస్క్, 03 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): హైదరాబాద్ లో మరో దారుణం చోటు చేసుకుంది. ఇంట్లో ఉన్న మహిళలను దుండగలు దారుణంగా హత్య చేశారు. ఈ ఘటన నగరంలోని దుండిగల్ పరిధిలో చోటు చేసుకుంది. ఇంట్లో ఒంటరిగా ఉన్న సుశీలమ్మ అనే మహిళను దుండగులు హత్య చేసి అనంతరం అక్కడ నుండి పారిపోయారు. సోఫాలో సుశీలమ్మ మృతదేహం కనిపించగా వెంటనే కుటంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు ఆమె మృతదేహంపై బలమైన గాయాలు ఉన్నట్టు గుర్తించారు. డాగ్ స్క్వాడ్, క్లూస్ టీమ్ తో కీలక ఆధారాలు సేకరించారు. అనుమానాస్పదస్థితిలో మరణించి ఉండటంతో ఇది దొంగల పనా లేదంటే తెలిసినవారే డబ్బు, నగల కోసం చేశారా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. ఇక ఇప్పటికే ఇద్దరు అనుమానితులను సైతం పోలీసులు గుర్తించారు. సీసీ టీవీ ఫుటేజీలను పరిశీలించగా ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు హత్య జరిగిన ప్రాంతంలో సంచరిస్తూ కనిపించారు. వారిలో ఒక యువకుడితో పాటు మర వ్యక్తి ఉన్నారు. ఇద్దరూ కంగారుపడుతున్నట్టు వీడియోలో కనిపిస్తోంది. అంతే కాకుండా ఇద్దరూ బైక్ పై కానీ వేరే వాహనంలో రాకుండా నడుచుకుంటూనే అక్కడ నుండి వెళ్లిపోయారు.

## కూతురుతో సహా హైకోర్టు మహిళా లాయర్ ఆత్మహత్యాయత్నం

న్యూస్ డెస్క్, 03 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): హైకోర్టు మహిళా న్యాయవాది తన కుటుంబంతో సహా ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన హృదయ విదారక ఘటన జార్ఖండ్ రాజధాని రాంచీ లోని అశోక్ నగర్ ప్రాంతంలో చోటుచేసుకుంది. జార్ఖండ్ హైకోర్టులో న్యాయవాదిగా పనిచేస్తున్న స్నేహ అఖౌరి (50) కుమారుడు, యువ చార్టర్డ్ అకౌంటెంట్ మిహిర్, ఇటీవలే కోల్‌కతా నుంచి రాంచీకి తిరిగి వచ్చారు. ఆయన ఒక కార్పొరేట్ సంస్థలో ఉద్యోగం చేస్తూ, ఇంట్లోనే ఉరేసుకుని ప్రాణాలు విడిచారు. కుమారుడి మరణంతో తీవ్రమైన డిప్రెషన్‌లోకి వెళ్లిన స్నేహ అఖౌరి, ఆమె 14 ఏళ్ల కుమార్తెతో కలిసి విషం తాగారు. వారిద్దరూ అపస్మారక స్థితిలో పడి ఉండటాన్ని గమనించిన పొరుగువారు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే వారిని చికిత్స నిమిత్తం గురునానక్ ఆసుపత్రికి తరలించగా, ప్రస్తుతం వారు ఐసీయూలో చికిత్స పొందుతున్నారు.

గత కొంతకాలంగా స్నేహ కుటుంబం తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నట్లు తెలుస్తోంది. అయితే, ఘటనా స్థలంలో ఎటువంటి ఆత్మహత్య లేఖ లభించలేదు. ఆర్థిక సమస్యలే ఆత్మహత్యాయత్నానికి కారణమా లేక మరేదైనా ఉందా అన్న కోణంలో అర్గోరా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఫోరెన్సిక్ బృందం ఘటనా స్థలం నుండి ఆధారాలను సేకరించింది. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న స్నేహ అఖౌరి కోలుకుంటేనే ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలిసే అవకాశం ఉందని పోలీసులు తెలిపారు.

## ఆగని రక్తపాతం.. పాక్ సైన్యం - బిఎల్ఏ 48 గంటల యుద్ధంలో 225 మంది మృతి

మొదటి పేజీ తరువాయి




ఈ సంక్షోభానికి అసలు కారణాలు

పాకిస్తాన్ కు సమీప ప్రాంతం అయిన బలూచిస్థాన్‌లో దశాబ్దాలుగా వేర్పాటు వాదం కొనసాగుతోంది. ఈ వేర్పాటువాద పోరాటం వెనుక లోతైన కారణాలు ఉన్నాయి. బలూచిస్థాన్ ఖనిజాలు, సహజ వాయువుకు నిలయం. కానీ ఇక్కడి సంపదను పాక్ ప్రభుత్వం తరలించుకుపోతూ, స్థానికులను దారిద్ర్యంలో ఉంచుతోంది. అలాగే గ్వాదర్ పోర్ట్ సహా చైనా-పాక్ ఎకనామిక్ కారిడార్ ప్రాజెక్టుల వల్ల స్థానికులకు ఎలాంటి ఉపాధి లభించడం లేదని, చైనా పౌరులకు రక్షణ కల్పించే పేరుతో తమపై అణచివేత సాగుతోందని తిరుగుబాటుదారులు ఆగ్రహంగా ఉన్నారు. అలాగే వేలాది మంది బలూచ్ యువకులు కనుమరుగవ్వడం, సైనిక హింస వంటి కారణాలు యువతను ఆయుధాల వైపు మళ్ళిస్తున్నారు.

ప్రస్తుత పరిస్థితి

ఈ దాడుల నేపథ్యంలో ప్రావిన్స్ అంతటా మొబైల్ ఇంటర్నెట్ సేవలను నిలిపివేశారు. హైవేలను సైన్యం తన ఆధీనంలోకి తీసుకుంది. ఈ దాడుల వెనుక భారత్ హస్తం ఉందని పాక్ అంతర్గత వ్యవహారాల మంత్రి మోసిన్ నక్వీ ఆరోపించగా, భారత్ ఆ ఆరోపణలను తీవ్రంగా ఖండించింది. తమ అంతర్గత వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే పాక్ ఇతరులపై నిందలు వేస్తోందని భారత విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. కాగా ఇప్పటికే ఆర్థిక సంక్షోభంలోకి వెళ్తున్న పాకిస్తాన్ కు బలూచ్ వేర్పాటు వాదం, వరుస దాడులు తీరని నష్టాన్ని కలిగిస్తున్నాయని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

## విజయవాడ రైల్వే స్టేషన్లో దారుణం.. కళ్లముందే యువకుడి హత్య



న్యూస్ డెస్క్, 03 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): విజయవాడ రైల్వే స్టేషన్లో అందరూ చూస్తుండగా ఓ వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. మద్యంమత్తులో ఇద్దరు స్నేహితుల మధ్య చెలరేగిన ఘర్షణ ఒకరి హత్యకు దారితీసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాము - సాయి అనే ఇద్దరు స్నేహితులు విజయవాడ రైల్వేస్టేషన్ కు మద్యంసీసాలతో వెళ్లారు. అక్కడ ఏదో విషయమై ఇద్దరి మధ్య గొడవ జరగ్గా రాము ఆవేశంతో సాయిపై దాడి చేశాడు. తన చేతిలో ఉన్న మద్యం బాటిల్ తో సాయి మెడపై పొడవడంతో.. తీవ్ర రక్తస్రావంతో అతను అక్కడే మరణించాడు. ప్రయాణికులు ఇచ్చిన సమాచారంతో స్పాట్ కు చేరుకున్న పోలీసులు.. నిందితుడు రాముని అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. అతనిపై గతంలోనే 15 కేసులు నమోదైనట్లు సమాచారం. సాయి మృతదేహాన్ని పోస్టుమార్టంకు పంపి.. అతని కుటుంబ సభ్యులకు సమాచారమిచ్చారు.

# పార్టీ కోసం కష్టపడ్డ నన్ను నమ్మించి గొంతు కోశారు

## పల్లపు వెంకటేశ్వర్లు ఆవేదన

## టికెట్ విషయంలో నిజమైన కాంగ్రెస్ వాదులపై అన్యాయం అంటూ నిరసన

తెలుగు గళం న్యూస్ కొత్తగూడెం: పార్టీని నమ్ముకుని ఎన్నో ఏండ్లుగా పనిచేసిన తనకు తీవ్ర అన్యాయం జరిగిందని 53వ డివిజన్ కాంగ్రెస్ నాయకుడు, వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేశారు. వార్డులో పార్టీ బలోపేతం కోసం లక్షల రూపాయలు సొంతంగా ఖర్చు పెట్టి, చిన్న కార్యక్రమం నుంచి పెద్ద ఉద్యమం వరకు ముందుండి నడిపించినా టికెట్ విషయంలో తన కష్టాన్ని పూర్తిగా విస్మరించారని మండిపడ్డారు.ఏళ్ల తరబడి కాంగ్రెస్ జెండాను మోస్తూ నిబద్ధతతో పనిచేసిన వారిని పక్కనబెట్టి, నిన్న మొన్న చేరిన వారికి టికెట్లు ఇవ్వడం బాధాకరమని అన్నారు. ఇది కేవలం తనకే కాకుండా పార్టీ కోసం నిజాయితీగా పనిచేసిన అనేక మంది కాంగ్రెస్ కార్యకర్తలకు జరిగిన అన్యాయమని స్పష్టం చేశారు. టికెట్ పంపకాలలో నిబద్ధత, త్యాగం, ప్రజాసేవకు విలువ లేకుండా పోయిందని, అవకాశవాద రాజకీయాలకు కాంగ్రెస్ లో చోటిచ్చినట్లుగా కనిపిస్తోందని తీవ్ర విమర్శలు చేశారు.ఇలాంటి నిర్ణయాలు పార్టీని బలహీనపరుస్తాయని హెచ్చరించారు.ఈ అన్యాయానికి నిరసనగా సుమారు 300 మంది వడ్డెర సోదరులతో కలిసి ఆళ్ల మురళి రైస్ మిల్లు



వద్ద భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు.వడ్డెర వర్గానికి న్యాయం చేయాలని, నిజమైన కాంగ్రెస్ వాదుల కష్టాన్ని గుర్తించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా పార్టీ అధిష్టానం స్పందించి, నిబద్ధతతో పనిచేసిన నాయకులకు న్యాయం చేయాలని, లేనిపక్షంలో కాంగ్రెస్ లో అసంతృప్తి మరింత పెరిగే ప్రమాదం ఉందని పల్లపు వెంకటేశ్వర్లు హెచ్చరించారు.





# డైరీ రైతుల సమస్యలను లోక్‌సభలో లేవనెత్తిన

## వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య

తెలుగు గళం న్యూస్ న్యూఢిల్లీ ఫిబ్రవరి 3: వరంగల్ పార్లమెంటరీ నియోజకవర్గానికి చెందిన డైరీ రైతులు, పశుపోషకులు ఎదుర్కొంటున్న సమస్యలను లోక్‌సభలో వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య ప్రస్తావించారు. ముఖ్యంగా వరంగల్ జిల్లాలో పశువుల మేత లభ్యత, వెటర్నరీ సేవల అందుబాటు, పశువుల వ్యాధుల నియంత్రణపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక అధ్యయనం చేసిందా అని ఆమె ప్రశ్నించారు.మొబైల్ వెటర్నరీ యూనిట్లు (ఎంవీయూలు), నేషనల్ డైరీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్, రాష్ట్రీయ గోకుల్ మిషన్, జంతు ఆరోగ్య కార్యక్రమాల కింద వరంగల్ జిల్లాకు అందించిన సహాయంపై వివరాలు కోరారు. గత మూడేళ్లలో ఎన్ని గ్రామాలు కవర్ అయ్యాయి, ఎన్ని పశువులకు టీకాలు వేశారు, నేషనల్ అనిమల్ డిసీజ్ కంట్రోల్ ప్రోగ్రామ్ కింద చేపట్టిన కార్యక్రమాలపై స్పష్టత ఇవ్వాలని పశుసంవర్ధక, మత్స్య, డైరీ శాఖ మంత్రిని ఆమె కోరారు.డైరీ రైతులకు సమయానికి, న్యాయమైన ధరకు పాల సేకరణ జరిగేలా తీసుకున్న చర్యలు, చిల్లింగ్ సెంటర్లు, ప్రాసెసింగ్ మౌలిక వసతుల బలోపేతం, వ్యాధుల వల్ల కలిగే నష్టాలను తగ్గించేందుకు చేపట్టిన చర్యలపై కూడా ఎంపీ వివరాలు అడిగారు.దీనికి మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ లిఖితపూర్వక సమాధానంలో, రాష్ట్ర ప్రభుత్వాల కార్యాచరణ ప్రణాళికల ఆధారంగా దేశవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు.వరంగల్ నియోజకవర్గానికి ప్రత్యేకంగా అధ్యయనం చేసినట్టు పేర్కొనలేదని వెల్లడించారు.రాష్ట్రీయ గోకుల్ మిషన్ కింద వరంగల్ జిల్లాలో 92,104 పశువులకు ఇన్సెమినేషన్, మొత్తం 1.23 లక్షల కృత్రిమ గర్భధారణలు నిర్వహించగా 57,103 మంది రైతులు లబ్ధిపొందినట్లు తెలిపారు.సెక్స్ సార్టెడ్ సీమన్, ఐవీఎఫ్ సాంకేతికత, మైత్రీ టెక్నీషియన్లు, ప్రోజెనీ టెస్టింగ్, సీమన్ స్టేషన్ల బలోపేతం వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నట్టు వివరించారు.గత ఐదేళ్లలో తెలంగాణకు రాష్ట్రీయ గోకుల్ మిషన్ కింద రూ.57.95 కోట్లు, నేషనల్



ప్రోగ్రామ్ ఫర్ డైరీ డెవలప్‌మెంట్ కింద రూ.95.84 కోట్లు, లైవ్‌స్టాక్ హెల్త్ అండ్ డిసీజ్ కంట్రోల్ ప్రోగ్రామ్ కింద రూ.61.19 కోట్లు విడుదల చేసినట్టు మంత్రి తెలిపారు. అయితే తెలంగాణకు మంజూరైన 100 మొబైల్ వెటర్నరీ యూనిట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం తిరిగి పంపిన కారణంగా ప్రస్తుతం కేంద్ర పథకం కింద ఒక్క ఎంవీయూ కూడా పనిచేయడం లేదని వెల్లడించారు.ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ..వరంగల్ జిల్లాకు ప్రత్యేక అవసరాలపై అధ్యయనం లేకపోవడం, మొబైల్ వెటర్నరీ యూనిట్లు పనిచేయకపోవడం వల్ల రైతులకు సకాలంలో వైద్య సేవలు, మేత సహాయం అందకపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం డైరీ రంగాన్ని బలోపేతం చేసి రైతులకు పూర్తి స్థాయిలో మద్దతు అందించాలని ఆమె డిమాండ్ చేశారు.

# ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

## సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి పిలుపు

తెలుగు గళం న్యూస్ స్టేషన్ ఘనపూర్: ఈ నెల 12న నిర్వహించనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో అన్ని రంగాలకు చెందిన ఉద్యోగులు, కార్మికులు, అసంఘటిత రంగ కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి పిలుపునిచ్చారు.స్టేషన్ ఘనపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులతో కలిసి సమ్మె నోటీసును సంబంధిత వైద్య అధికారులకు అందజేశారు. అనంతరం నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన ఆశా వర్కర్స్ యూనియన్ సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.కేంద్ర బీజేపీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడులను అమల్లోకి తెచ్చేందుకు 2025 నవంబర్ 21న జారీ చేసిన నోటిఫికేషన్‌ను రద్దు చేయాలని, విద్యుత్ సవరణ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. పేదలకు ఉపాధి హామీ కల్పిస్తున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని కోరారు.కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక, పారిశ్రామిక విధానాల వల్ల కార్మిక వర్గం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందని, వారి సమస్యల పరిష్కారం కోసం జాతీయ కార్మిక సంఘాలు ఫిబ్రవరి 12న ఒకరోజు దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చినట్లు తెలిపారు.ఆశా వర్కర్లను స్వచ్ఛంద సేవకులుగా కాకుండా రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించాలని, 45వ, 46వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సిఫార్సులను అమలు చేయాలని, స్కీం కార్మికుల కోసం పే కమిషన్ నియమించాలని డిమాండ్ చేశారు. రెగ్యులర్ చేసే వరకు కనీస వేతనం నెలకు రూ.26,000 ఇవ్వాలని, పని గంటలను 8 గంటలకు పరిమితం చేసి పనిబారాన్ని తగ్గించాలని కోరారు.ఆశా వర్కర్లకు మరియు వారి కుటుంబ సభ్యులకు వైద్య సదుపాయాలు కల్పించి హెల్త్ కార్డులు ఇవ్వాలని, వారు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 12న జరిగే దేశవ్యాప్త సమ్మెలో ఆశా వర్కర్లు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.ఈ సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు, మండల నాయకులు సిహెచ్ భాస్కర్, ఆశా వర్కర్స్ యూనియన్ మండల నాయకులు యు. శారద, మాధవి, సరోజ, ప్రమీల, అనిత, హేమలత, కె. అనిత, మెరీనా తదితరులు పాల్గొన్నారు.





# బౌలర్ల ఆధిపత్యం...రెండో రోజు మహిళా టీ-20 పోటీల్లో స్వల్ప స్కోర్లు





తెలుగు గళం న్యూస్ స్టేషన్ ఘనపూర్, ఫిబ్రవరి 3: స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని చిల్పూర్ మండలం వంగాలపల్లి గ్రామంలో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న అంతర్ జిల్లాల మహిళా టీ-20 క్రికెట్ పోటీల రెండో రోజు బౌలర్లు పూర్తిగా ఆధిపత్యం చెలాయించారు.బ్యాట్స్‌వుమెన్లను కట్టడి చేయడంతో అన్ని మ్యాచ్‌ల్లో స్వల్ప స్కోర్లు నమోదయ్యాయి.కరుణాపురం వంగాలపల్లి డబ్ల్యుసిఎ క్రీడా మైదానంలో జరిగిన తొలి మ్యాచ్‌లో మెదక్ జట్టు నిజామాబాద్‌పై 37 పరుగుల తేడాతో విజయం సాధించింది. ముందుగా బ్యాటింగ్ చేసిన మెదక్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 17.4 ఓవర్లు మాత్రమే ఆడి 93 పరుగులకు ఆలౌట్ అయింది. 94 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన నిజామాబాద్ జట్టు 15.5 ఓవర్లలో 56 పరుగులకే కుప్పకూలింది. మెదక్ బౌలర్లు హాసనీ, హేమలత తలో 3 వికెట్లు తీసి విజయంలో కీలక పాత్ర పోషించారు.మొగిలిచర్లలో జరిగిన మరో మ్యాచ్‌లో నల్గొండ, మహబూబ్‌నగర్ జట్లు తలపడ్డాయి. ముందుగా బ్యాటింగ్ చేసిన నల్గొండ జట్టు 16.3 ఓవర్లలో 61 పరుగులకు ఆలౌట్ అయింది. 62 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన మహబూబ్‌నగర్ జట్టు బ్యాట్స్‌వుమెన్ అరాయాని 31 పరుగులతో రాణించడంతో కేవలం 8.5 ఓవర్లలోనే 64 పరుగులు చేసి 9 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది.ఈ వివరాలను క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి చాగంటి శ్రీనివాస్ వెల్లడించారు.

# రాష్ట్రస్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్‌కు శివునిపల్లి విద్యార్థుల ఎంపిక



తెలుగు గళం న్యూస్ స్టేషన్ ఘనపూర్, ఫిబ్రవరి 3: జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం శివునిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు.పదవ తరగతి తెలుగు మీడియం విద్యార్థి బోయిని రామ్ చరణ్ మొదటి బహుమతిగా రూ.3,000 నగదు, ప్రశంసా పత్రం, మెమెంటో అందుకోగా, కోలా శిరీష మూడో బహుమతిగా రూ.1,000 నగదు, ప్రశంసా పత్రం, మెమెంటోను జిల్లా అధికారుల చేతుల మీదుగా స్వీకరించారు.ఈ నెల 7న హైదరాబాద్ హయత్‌నగర్ హైస్కూల్‌లో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్‌లో వీరు పాల్గొననున్నారు. ఎంపికైన విద్యార్థులను మంగళవారం కాంప్లెక్స్ హెచ్‌ఎం కె. రమేష్, ఏఏపీసీ చైర్మన్ జి. రాధికతో పాటు ఉపాధ్యాయులు ప్రవీణ్ కుమార్, శ్రీనికాంత్, జి. రవి, ఎం. వసంతకుమారి, టి. లక్ష్మీ ప్రసాద్, టి. శ్రీనాథ్, ఎం. యాదగిరి, కె. కృష్ణవేణి, సర్వర్ పాషా, శ్రీదేవి, సురేఖ, పకీర్ దాస్, నళిని బాయి, రాధాకృష్ణ, కె. రజిని, శర్మ, జ్యోతి జానకి, ఉమారాణి, కె. రవి, సీఆర్‌పీ వెంకటేశ్వర్లు తదితరులు అభినందించారు. రాష్ట్ర స్థాయిలో కూడా విద్యార్థులు రాణించాలని ఆకాంక్షించారు.

# 69వ బాక్సింగ్ జాతీయ స్థాయి పోటీలకు జనగామ జిల్లా విద్యార్థిని ఎంపిక



తెలుగు గళం న్యూస్ జనగామ/జఫర్ఘడ్: జనగామ జిల్లా జఫర్‌గడ్ మండలం హిమ్మత్‌నగర్ గ్రామానికి చెందిన తాటికాయల చరిష్మా బాక్సింగ్‌లో 69వ ఎస్‌జీఎఫ్ఐ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలంగాణ రాష్ట్ర బాక్సింగ్ అసోసియేషన్ కార్యదర్శి శీలం పార్థసారథి తెలిపారు. ఈ 69వ జాతీయ స్థాయి పోటీలు ఈ నెల 5 నుండి 9 వరకు కర్ణాటక రాష్ట్రంలో నిర్వహించనున్నట్లు వెల్లడించారు.ఎంపికైన విద్యార్థిని చరిష్మాను మాజీ ఒలింపిక్ అసోసియేషన్ కార్యదర్శి స్వామి చరణ్, మాజీ జిల్లా బాక్సింగ్ కార్యదర్శి నర్సింహులు, కోచ్‌లు మామిడిపల్లి రమేష్, సందేల శాంసన్, కళాశాల ప్రిన్సిపాల్ సుభాషిణి, పీఈటీ వనమాల, ప్రియదర్శిని మరియు కళాశాల సిబ్బంది అభినందించారు.చరిష్మా రెండోసారి జాతీయ స్థాయికి ఎంపిక కావడం చాలా ఆనందంగా ఉందని ఆమె తల్లిదండ్రులు చిరంజీవి, అపర్ణ తెలిపారు.గ్రామ సర్పంచ్ కడుదూరి మమత సోమయ్య మాట్లాడుతూ..మన గ్రామం నుండి చరిష్మా ఎంపిక కావడం గర్వకారణమని, రాష్ట్రానికి పతకాలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఇంతల రాజు, ప్రజాప్రతినిధులు, బంధువులు పాల్గొని అభినందనలు తెలిపారు.

# భవన నిర్మాణ కార్మికుల సంక్షేమాన్ని ప్రైవేటుపరం చేయొద్దు

## ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి



తెలుగు గళం న్యూస్ హైదరాబాద్: భవన నిర్మాణ కార్మికుల సంక్షేమాన్ని పూర్తిగా ప్రభుత్వ బాధ్యతగా అమలు చేయాల్సిన అవసరం ఉందని, సంక్షేమ పథకాలను ప్రైవేటు సంస్థలకు అప్పగించే ప్రయత్నాలను తక్షణమే నిలిపివేయాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు.ఫిబ్రవరి 12న జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిస్తూ మోతి నగర్ లేబర్ అడ్డా వద్ద కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకుడు రాపర్తి అశోక్ మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడులు కార్మిక వ్యతిరేకమైనవని, వీటివల్ల కార్మికుల హక్కులు, ఉద్యోగ భద్రత, సామాజిక రక్షణ తీవ్రంగా దెబ్బతింటాయని పేర్కొన్నారు. కాబట్టి ఈ లేబర్ కోడులను పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు.అలాగే విద్యుత్ రంగాన్ని ప్రైవేటుపరం చేసే లక్ష్యంతో తీసుకొచ్చిన విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేయాలని, విద్యుత్‌ను ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజాస్వామ్య సేవగా కొనసాగించాలని కోరారు.కార్మికులు, ప్రజలపై భారంగా మారిన జీఎస్టీ విధానాన్ని కూడా రద్దు చేయాలని డిమాండ్ చేశారు.భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును బలహీనపరిచే చర్యలు ఆపాలని, సంక్షేమ నిధులను కార్మికులకే నేరుగా అందేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ సమస్యలపై కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 12న జరిగే సార్వత్రిక సమ్మెలో అన్ని రంగాల కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బాలు, శంకర్, సోమేశ్, రమేష్, అబ్బాస్ మూర్తి, ఎల్లేష్‌తో పాటు భవన నిర్మాణ కార్మికులు, వివిధ రంగాల కార్మికులు పాల్గొన్నారు.

# నేడు ఆ గ్రామాలలో పవర్ కట్:గొడ్డటి అంకారావు(అసిస్టెంట్ ఇంజినీర్)



సత్తుపల్లి,ఆర్ సి, ఫిబ్రవరి03 (తెలుగుగళం)న్యూస్: వేంసూరు మండలం వేంసూరు విద్యుత్ సబ్ స్టేషన్ పరిదిలో గల యర్రగుంటపాడు,చౌడవరం, వేంసూరు గ్రామాలకు నేడు అనగా బుధవారం ఉదయం 09 గంటల నుండి 12 గంటలవరకు విద్యుత్ కోత విధిస్తున్నట్లు అసిస్టెంట్ ఇంజినీర్ గొడ్డటి అంకారావు మంగళవారం మీడియాకు తెలిపారు.సబ్ స్టేషన్ లో మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని గ్రామాలలోని ప్రజలు గమనించి, సహకరించాలని అంకారావు కోరారు.

# పంచాయతీ ఫలితాలే మున్సిపల్ ఎన్నికల్లోనూ రిపీట్ అవుతాయి: ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు






తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి: పంచాయతీ ఎన్నికల ఫలితాలే మున్సిపల్ ఎన్నికల్లోనూ పునరావృతం అవుతాయని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ధీమా వ్యక్తం చేశారు. భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 16, 17, 29 వార్డుల పరిధిలో ఉన్న రాంనగర్, సుభాష్ కాలనీ, న్యూ సుభాష్ కాలనీల్లో సీపీఐ,సీపీఐ(ఎం) పార్టీలు బలపరిచిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థుల గెలుపు కోసం ఆయన విస్తృత ప్రచారం నిర్వహించారు.ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, సీపీఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజుకుమార్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు, పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, ముఖ్య నాయకులు, ఆయా వార్డుల ఎన్నికల ఇన్‌చార్జీలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయా వార్డుల్లో నిర్వహించిన పబ్లిక్ కార్నర్ మీటింగుల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోందని అన్నారు.పంచాయతీ ఎన్నికల ఫలితాలు ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉంచిన విశ్వాసానికి నిదర్శనమని పేర్కొన్నారు.అభివృద్ధి, సంక్షేమం నిరంతరం కొనసాగాలంటే మున్సిపల్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆశీర్వదించాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజల మద్దతుతో మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ ప్రచారం ఉత్సాహభరిత వాతావరణంలో సాగిందని, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని అభ్యర్థులకు మద్దతు తెలిపారు.

# అభ్యర్థుల చేతికి 'బీ-ఫామ్' అందజేసిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

- బీ-ఫామ్‌లు అందజేసి.. అభ్యర్థులకు దిశానిర్దేశం చేసిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య
- స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకోలేనిది
- మున్సిపాలిటీ బాధ్యతను నేను స్వయంగా తీసుకుంటున్నాను
- ఘనపూర్ మున్సిపాలిటీని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుదాం
- మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపే ధ్యేయంగా పని చేయాలి
- నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఏకైక లక్ష్యం
- మున్సిపాలిటీ పరిధిలోని 18కి 18 వార్డుల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలి
- వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య





తెలుగు గళం న్యూస్ స్టేషన్ ఘనపూర్: స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మంగళవారం స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో అభ్యర్థుల చేతికి బీ-ఫామ్ లు అందజేశారు. బీ-ఫామ్‌లు అందుకున్న అభ్యర్థులు వెంటనే ఎన్నికల అధికారులకు బి-ఫామ్ సమర్పించాలని ఎంపీ సూచించారు.అధికారికంగా పార్టీ తరపున బీ-ఫామ్‌లు అందాయని పేర్కొన్న ఎంపీ, ప్రభుత్వ ప్రజారంజక పాలన, అమలవుతున్న గ్యారంటీలను ఇంటింటికీ తీసుకెళ్లి ఓటర్ల ఆశీస్సులు పొందాలని పిలుపునిచ్చారు. వార్డుల వారీగా కార్యకర్తలను సమన్వయం చేసుకుని ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేయాలని, ప్రత్యర్థుల వ్యూహాలను సమర్థంగా ఎదుర్కోవాలని దిశానిర్దేశం చేశారు. స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీలోని 18 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులే గెలుపు సాధిస్తారని ఎంపీ డాక్టర్ కడియం కావ్య ధీమా వ్యక్తం చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ..మున్సిపాలిటీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన గ్యారంటీ పథకాలు ప్రజల్లో విశేష ఆదరణ పొందుతున్నాయని పేర్కొన్నారు.పట్టణాభివృద్ధి, మౌలిక సదుపాయాల

కల్పనకు తమ పార్టీ కట్టుబడి ఉందని, మున్సిపాలిటీ ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని ఎంపీ కోరారు. గత పాలకులు స్టేషన్ ఘనపూర్‌ను మున్సిపాలిటీ చేస్తానని గత ఎమ్మెల్యే మాటలు చెప్పడమే తప్ప ఏమీ చేయలేదని విమర్శించారు.రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా వచ్చిన తర్వాతే స్టేషన్ ఘనపూర్‌ను మున్సిపాలిటీగా ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు.స్టేషన్ ఘనపూర్ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే కడియం శ్రీహరి అహర్నిశలు కృషి చేస్తున్నారని వెల్లడించారు. స్టేషన్ ఘనపూర్ లో జరుగుతున్న అభివృద్ధిని చూసే ప్రజలు ఓటు వేయాలని పిలుపునిచ్చారు.గతంలో వర్షం పడితే స్టేషన్ ఘనపూర్ వరదమయంగా మారేదని, ప్రస్తుతం అలాంటి పరిస్థితి లేకుండా రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను అభివృద్ధి చేసుకుంటున్నామని తెలిపారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీలో ఇప్పటికే రూ.50 కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభించారని చెప్పారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచిన తర్వాత మరో రూ.50 కోట్లతో అభివృద్ధి పనులు చేపడతామని ప్రకటించారు.స్టేషన్ ఘనపూర్‌ను ఒక మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుదామని అన్నారు.శివునిపల్లి చాగల్, ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ మున్సిపాలిటీ గెలుపు బాధ్యతను తానే తీసుకుంటానని అభ్యర్థుల గెలుపు కోసం మనందరం కలిసి పని చేద్దామని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా చేసుకొని పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు.కాంగ్రెస్ పార్టీ గెలిస్తేనే మున్సిపాలిటీకి వచ్చే నిధులు సక్రమంగా వినియోగించుకోవచ్చని అన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకోలేనిదని, నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నామని తెలిపారు.మున్సిపాలిటీలోని 18కి 18 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో సాగునీరు, విద్య, వైద్య, వ్యవసాయం, విద్యుత్ రంగాల అభివృద్ధే లక్ష్యంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి నిరంతరం కృషి చేస్తున్నారని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య తెలిపారు. గత 15 ఏళ్లుగా అభివృద్ధికి దూరంగా ఉన్న స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గాన్ని సమగ్ర అభివృద్ధి పథంలో




నడిపించేందుకు ఆయన అహర్నిశలు శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే అత్యధికంగా స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధికి రూ.1400 కోట్ల నిధులు తీసుకువచ్చిన ఘనత ఎమ్మెల్యే కడియం శ్రీహరికే దక్కిందన్నారు.దేవాదుల ఎత్తిపోతల పథకం ద్వారా నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు రెండు పంటలకు సాగునీరు అందిస్తున్నామని తెలిపారు. దాదాపు రూ.400 కోట్ల వ్యయంతో చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించేలా చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు.నియోజకవర్గ పరిధిలోని గురుకుల పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని చెప్పారు.ఇటీవల యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించినట్లు తెలిపారు. నియోజకవర్గ కేంద్రంలో రూ.45.50 కోట్లతో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం జరుగుతోందన్నారు.రైతులు ఎదుర్కొంటున్న లో వోల్టేజ్ సమస్యను 8 సబ్‌స్టేషన్ల నిర్మాణం ద్వారా పరిష్కరించామని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పిస్తూ గ్రామాలలో అంతర్గత రహదారులు, డ్రైనేజీలు, కమ్యూనిటీ హాళ్ల నిర్మాణంతో పాటు అనేక అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు.అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లను అందజేశామని తెలిపారు.నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ఎస్‌డీఎఫ్, ఈజీఎస్, ఎంపీ నిధులతో దాదాపు రూ.35 కోట్ల వ్యయంతో అంతర్గత సీసీ రోడ్లు, డ్రైనేజీలు, కమ్యూనిటీ హాళ్లు, గ్రామ పంచాయితీ భవనాలు, అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణాలు కొనసాగుతున్నాయని తెలిపారు.అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను పూర్తి పారదర్శకంగా నిర్వహించడం జరిగిందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి పలు దఫాలుగా నిర్వహించిన సర్వేలు, టీపీసీసీ సర్వేల నివేదికల ఆధారంగానే అభ్యర్థులను ఎంపిక చేశామని తెలిపారు.పార్టీ తీసుకున్న నిర్ణయానికి అందరూ కట్టుబడి ఉండాలని, అభ్యర్థుల గెలుపు కోసం సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. టికెట్ ఆశించి అవకాశం దక్కని ఆశావాహులు నిరుత్సాహపడాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. భవిష్యత్తులో పార్టీ వారికి మరిన్ని అవకాశాలు కల్పిస్తుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పదవి కోసం కాదు ప్రజా సేవ కోసం వస్తున్నా

## నన్ను ఆదరిస్తే.. వార్డులో ప్రతి సమస్యను పరిష్కరిస్తా

## 14వ వార్డు బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి శ్రీరాముల రాములు



తెలుగు గళం న్యూస్ మహబూబాబాద్ జిల్లా: పదవి కోసం కాదని, ప్రజలే ఊపిరిగా పనిచేస్తానని బిఆర్ఎస్ 14వ వార్డు అభ్యర్థి శ్రీరాముల రాములు అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.తనను ఆదరిస్తే 14 వ వార్డును మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు. ప్రజల పక్షాన నిలబడే వ్యక్తి అని, ప్రజల కష్టసుఖాలలో పాలుపంచుకుంటానని పేర్కొన్నారు.నిత్యం ప్రజల మధ్య ఉంటూ, ప్రజల అవసరాలను తీరుస్తానని హామీ ఇచ్చారు. బిఆర్ఎస్ పార్టీ గత పది సంవత్సరాల పాలనలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశామని రాబోయే మూడేళ్ల తర్వాత వచ్చేది మన బీఆర్ఎస్ ప్రభుత్వమేనని తెలిపారు, 14 వ వార్డు ప్రజలందరూ తనను ఆశీర్వదించి ఒక్క అవకాశం ఇవ్వాలని ఈ సందర్భంగా ఆయన ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఓబుళాపూర్‌లో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్సశిబిరం



తెలుగు గళం న్యూస్ జఫర్గడ్ ఫిబ్రవరి 3: జనగామ జిల్లా జఫర్గడ్ మండలం ఓబుళాపూర్ గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ మరియు పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని గ్రామ సర్పంచ్ దొంతమళ్ళ సంతోష్, ఉపసర్పంచ్ ఎంపల్లీ సమ్మయ్య ప్రారంభించారు.ఉప్పుగల్ పశువైద్యాధికారి డా. కాకుమాను శ్రీనాథ్ ముఖ్య అతిథిగా హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ..లింగనిర్ధారణ వీర్యంతో కృత్రిమ గర్భధారణ చేయిస్తే ఆడ దూడలు మాత్రమే పుట్టే అవకాశం ఉంటుందని తెలిపారు.దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శిబిరానికి తీసుకువచ్చిన పాడి పశు వులకు డా. శ్రీనాథ్ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.మొత్తం 58 పశువులకు సేవలు అందించారు.వీటిలో 16 ఎదుకు రాని పశువులకు చికిత్స, 24 దూడలకు నట్టల నివారణ మందులు, 6 గేదెలకు కృత్రిమ గర్భధారణ, 26 గర్భకోశ వ్యాధులకు చికిత్సలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్వైజర్ వెంపటి రాజేశ్వర్ రావు, గోపాలమిత్రులు చిలువేరి నగేష్, సాంబరాజు దివ్య, కత్తుల లచ్చయ్య, గుజ్జరి రాజు తదితరులు పాల్గొన్నారు. గ్రామ పాడి రైతులు పెద్ద సంఖ్యలో హాజరై శిబిరాన్ని విజయవంతం చేశారు.

# తెలుగుగళం కథనానికి స్పందన"

## ● మా గోడు ఆలకించిన కలెక్టర్ సాబ్ కు కృతజ్ఞతలు అంటున్న లచ్చన్నగూడెం రైతులు"

## ● గ్రామంలో ముఖాముఖి విచారణ చేపట్టిన డ్వామా అధికారులు"





సత్తుపల్లి,ఆర్ సి,ఫిబ్రవరి03(తెలుగుగళం)న్యూస్: ఇటీవల నియోజకవర్గ పరిధిలోని వేంసూరు మండలశీలో గల లచ్చన్నగూడెం గ్రామానికి చెందిన రైతులు ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం అమ్మి లక్షలరూపాయల సొమ్ము దగా పడ్డట్లు లోగుట్టు అంటూ రాసిన కథనానికి స్పందన వచ్చింది.మనో ధైర్యంతో రైతులు స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు అయినా ఫలితం లేకపోవడంతో ఆగ్రహించిన అన్నదాతలు సోమవారం జిల్లా కలక్టర్ అనుదీప్ కు ప్రజావాణి లో మోర పెట్టుకున్నారు.స్పందించిన కలక్టర్ సివిల్ సప్లై డిఎం శ్రీలత కు బాధ్యత అప్పగించి మంగళవారం గ్రామంలో ముఖాముఖి విచారణకు ఆదేశాలు జారీ చేశారు.విచారణ కొరకు లచ్చన్నగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్దకు జిల్లా డ్వామా(డి.ఆర్.డి.ఏ) ఏ. పి.డి.విజయశ్రీ వచ్చి విచారణ చేపట్టారు రైతుల నుండి వివరాలు సేకరించారు.తదుపరి చర్యలు నిమిత్తం కలక్టర్ కు నివేదిక పంపుతామని స్పష్టం చేశారు.ఎక్కువ మంది రైతులు మాకు క్వింటాకు 4లేక5 కేజీలు కోత అని చెప్పారని కానీ 12 కేజీల చొప్పున కట్ చేసి మా ఖాతాలలో సొమ్ము జమ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.మరికొందరు అసలు మాకు కటింగ్ గూర్చి ఎటువంటి సమాచారం ఇవ్వలేదని ఆరోపించారు.ఒకరిద్దరు సమాచారం తెలిపారని విచారణలో తెలిపారు.ట్రక్ షీట్ లు ఇవ్వమని అడిగినా ఐకెపి సిబ్బంది ఇవ్వలేదని,మంగళవారం జరిగే విచారణకు కూడా అందరు రైతులకు సమాచారం ఇవ్వలేదని,కేవలం గ్రామ సర్పంచ్ చెప్పారని ఇదేమిటని ప్రశ్నించారు.ధర్నా చేసిన వారికే కాదు నష్టపోయిన సుమారు 450 మందికి న్యాయం చేయాలని విచారణాధికారులను అడిగారు.స్థూలంగా రైతులకు సమాచారం ఇవ్వడంలో లోపాలు జరిగాయని సన్నరకం ధాన్యానికి కోత విధించే అవసరం లేకున్న క్వింటాళ్లకు12 కేజీల కోత మిల్లర్లు విధించారని,ట్రక్ షీట్ లు అడిగిన రైతులకు చూయించలేదని నిర్ధారణకు వచ్చినట్లు విజయశ్రీ తెలిపారు.ఈ కార్యక్రమంలో:జిల్లా అధికారి శ్రీనివాసరావు,మండల ఐకెపి



లక్షల రూపాయల నష్టం జరిగిందని"బోనస్ పోయిందని రైతుల ఆవేదన"

కారకులపైన చర్యలు తీసుకోవాలని రైతుల డిమాండ్"

ఖమ్మం,జిల్లా బ్యూరో, ఫిబ్రవరి02 (తెలుగుగళం) న్యూస్: సోమవారం ఖమ్మంజిల్లా వేంసూరు మండల పరిధిలోని లచ్చన్నగూడెం గ్రామానికి చెందిన కొందరు రైతులు జిల్లా కలక్టరేట్ ప్రాంగణంలో తెలుగు గళం జాతీయ తెలుగు దినపత్రిక ఎదుట తమకు న్యాయం చేయాలని గోడు వెళ్లబోసుకున్నారు.వివరాలలోకి వెళ్తే గ్రామంలో తాము గతేడాది సాగు చేసిన సారవ వరి పంటను ప్రభుత్వం ఐకెపి ద్వారా తమ గ్రామంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో అమ్మి లక్షలరూపాయల సొమ్ము నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. క్వింటాకు 4 నుండి 5 కేజీల వరకు కోత విధిస్తున్నట్లు కొందరి రైతులకు నేలకొండపల్లి మిల్లర్లు ఐకెపి సిబ్బంది ద్వారా సమాచారం ఇచ్చి క్వింటాకు 10 నుండి12 కేజీల వరకు కోత కోసి డబ్బులు జమ చేశారని అప్పుడు మోసపోయామని తెలుసుకొని ఆందోళన బాట పట్టామని కౌలురైతు ఇమ్మడి మల్లేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు.మహిళా రైతు సిద్దినిబోయిన వెంకటరమణ మాట్లాడుతూ ట్రక్ షీట్ లు ఇవ్వమని అడిగినా ఇవ్వడం లేదని 150 బస్తాలు అమ్మగా 18 బస్తాలకు కోత విధించి సొమ్ము జమ చేశారని నేను ఎలా బ్రతికేదని మా వద్ద మంచివే అని మొర పెట్టుకున్నా అందరికీ కటింగ్ చేశాం మీకు కూడా కటింగ్ చేశాం అని పొంతన లేని సమాధానం చెప్పారని న్యాయం చేయాలని కలక్టరేట్ కు వచ్చానని తెలిపారు.మరో రైతు పతేపరవు రామాంజనేయులు మాట్లాడుతూ 290 బస్తాలు అమ్మగా 40 బస్తాలకు కోత విధించి సొమ్ము చెల్లించారని ముందస్తు సమాచారం కూడా చెప్పలేదని స్పష్టం చేశారు.ధాన్యం ఎగుమతి చేసిన రెండో రోజు ఐకెపి సిబ్బందిని అడగగా ట్రక్ షీట్ వచ్చాక కటింగ్ తెలుస్తోందని 15 రోజులు పడుతుందని చెప్పి ఓటిపి చెప్పాక 12 కేజీలు చొప్పున కోత విధించిన విషయం గమనించినట్లు తెలిపారు.ఎక్కడ అన్యాయం జరిగిందో తమ సొమ్ము ఎవరు కాజేశారో అధికారులు తేల్చి న్యాయం చేయాలని కోరారు.అనంతరం మరో రైతు నాయుడు శ్రీనివాసరావు మాట్లాడుతూ 408 బస్తాలు అమ్మగా 51 బస్తాలు కటింగ్ చేసి సొమ్ము చెల్లించారని ఆవేదన వ్యక్తం చేశారు.కౌలు చేసి ఇక ఎలా బతికి బట్ట గట్టాలని న్యాయం చేయాలని కలక్టర్ అని ప్రాధేయపడినట్లు తెలిపారు.మరో రైతు బోయినపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ 156 బస్తాలు అమ్మగా 21 బస్తాలకు కోత విధించి సొమ్ము జమ చేశారని తెలిపారు.తమకు న్యాయం చేయాలని కోరారు.మొత్తంగా చూస్తే జిల్లా కలక్టర్ అన్నదాతల ఆక్రందనపై కరుణించి పూర్తి వివరాలు సేకరిస్తే తీగ లాగితే డొంక కదిలింది అని వెనకటికి పెద్దలు చెప్పినట్లు లక్షలాది రూపాయల అవినీతి, అక్రమాలు,కారకులు బట్ట బయలు అయ్యే అవకాశం ఉన్నట్లు అగుపిస్తుంది.మరి ఇక ఏమి చేస్తారో వేచి చూద్దాం.

రైతు ఇమ్మడి మల్లేశ్వరరావు

మహిళా కౌలురైతు సిద్దినిబోయిన వెంకట రమణ

రైతు పత్తేపరుపు రామాంజనేయులు

రైతు నాయుడు శ్రీనివాసరావు

రైతు బోయినపల్లి సత్యనారాయణ

అధికారులు,సిబ్బంది,గ్రామ సర్పంచ్ పోతురాజు చక్రధర్ రావు,రైతులు, రైతు సంఘం నేతలు పాల్గొన్నారు.తమ మోర ను ఆలకించి చర్యలు చేపట్టిన కలక్టర్ అనుదీప్ కు రైతులు కృతజ్ఞతలు తెలిపారు.రైతుల ఆధార్ కార్డులలో ఉన్న పేర్లు కాకుండా వేరే పేర్లు ట్రక్ షీట్ లలో రాసిన లోపాలు వెల్లడయ్యాయి.25 బస్తాలు అమ్మిన రైతు పేరుతో 150 బస్తాలు అమ్మినట్లు ట్రక్ షీట్ లో రాసి రైతుకు 18 బస్తాల సొమ్ము చెల్లించిన విషయం వెల్లడైంది.ఇదేమిటని విజయశ్రీ ప్రశ్నించగా సిబ్బంది ట్రక్ షీట్ లో ఎక్కువ గడులు లేక పోవడంతో అలా రాసి అసలు రైతుల ఖాతాలలో సొమ్ము జమ అయ్యేలా చూశామని ఐకెపి సిబ్బంది తెలపగా అట్టి విషయాన్ని రైతులకు ఎందుకు చెప్పలేదని ప్రశ్నించారు.

# రేగొండ మండల కేంద్రంలో డీబీఎం-38 కెనాల్ ఉద్ధృతి

## రేగొండలో విస్తృత వరదలు 25 ఎకరాల పంట నష్టం ఆందోళనలో రైతులు

తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి రేగొండ: రేగొండ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన డీబీఎం-38 కెనాల్ ఒక్కసారిగా ఉద్ధృతంగా ప్రవహించడంతో పరిసర నివాసాలు పంటలు వరద ముంపునకు గురయ్యాయి.కెనాల్ షట్టర్ సమయానికి తెరుచుకోకపోవడం వల్ల నీరు పొలాలు,నివాస ప్రాంతాల వైపు దూసుకెళ్లి దాదాపు 20 నుంచి 25 ఎకరాల వ్యవసాయ భూముల్లో పంటలు పూర్తిగా మునిగిపోయినట్లు అధికారులు వెల్లడించారు.ఈ ఘటనతో రైతులు తీవ్ర ఆర్థిక నష్టాన్ని చవిచూశారని, తమ జీవనాధారం ప్రమాదంలో పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తెల్లవారుజామున కెనాల్ నీటిమట్టం ఒక్కసారిగా పెరగడంతో సమీపంలోని పొలాలు చెరువులను తలపించేలా మారాయి. వరి, కూరగాయలు, మొక్కజొన్న పంటలు నీట మునిగిపోయి నేలకొరిగినట్లు స్థానిక రైతులు తెలిపారు.కొన్ని చోట్ల నీరు మోకాళ్ల లోతుకు చేరడంతో పొలాల్లోకి వెళ్లే పరిస్థితి లేకుండా పోయింది.నీరు తగ్గేలోపు పంటలు పూర్తిగా పాడయ్యే ప్రమాదం ఉందని రైతులు పేర్కొన్నారు.ఈ ఘటనలో రైతు రాయసమ్మయ్య నివాసం వద్ద వరద నీరు ఇళ్లలోకి ప్రవేశించి ప్రాంగణం మొత్తం చెరువులా మారింది. కుటుంబ సభ్యులు భయాందోళనకు గురై అప్రమత్తంగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది.ఇళ్లలో ఉంచిన ధాన్యం, గృహోపకరణాలు, పశువుల మేత, ఇతర సామగ్రి నీటిలో తడిసి నష్టపోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.చిన్నపిల్లలు, వృద్ధులు ఇబ్బందులు ఎదుర్కొనడంతో గ్రామస్తులు పరస్పర సహకారంతో వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు.ఇదే సమయంలో,స్థానిక రైస్ మిల్లులో రైతులు ఆరబోసిన వరి ధాన్యం వరద నీటికి పూర్తిగా తడిసి ముద్దయింది. ధాన్యం మొలకెత్తే ప్రమాదం ఉండటంతో భారీ ఆర్థిక నష్టం వాటిల్లుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే సాగు కోసం పెట్టుబడులు పెట్టిన రైతులకు ఈ ఘటన తీవ్ర దెబ్బగా మారిందని, బ్యాంకు రుణాలు ఎలా తీర్చాలనే ఆందోళనలో ఉన్నామని పలువురు రైతులు వాపోయారు.ఇరిగేషన్ శాఖ అధికారులు సంఘటనా స్థలాన్ని సందర్శించి పరిస్థితిని సమీక్షించారు.కెనాల్ షట్టర్‌ను సమయానికి తెరుచుకోకపోవడం వల్లనే ఈ ప్రమాదం సంభవించిందని ప్రాథమికంగా నిర్ధారించినట్లు తెలిపారు.కెనాల్ నిర్వహణలో లోపాలను సరిచేసి,భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు. అలాగే, నీటి ప్రవాహాన్ని నియంత్రించేందుకు తాత్కాలికంగా మరమ్మతులు చేపట్టినట్లు వెల్లడించారు.ప్రభుత్వం నుంచి తగిన పరిహారం అందించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. కొంతమంది రైతులు అధికారుల నిర్లక్ష్యమే ఈ ప్రమాదానికి కారణమని ఆరోపిస్తూ,బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.గ్రామస్తులు, రైతు సంఘాల ప్రతినిధులు కూడా సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు.రైతుల సమస్యలను ప్రభుత్వానికి తెలియజేసి తక్షణ సహాయం అందేలా కృషి చేస్తామని వారు తెలిపారు. మండల కేంద్రంలో రైతులు గుమిగూడి అధికారులను వెంటనే స్పందించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.ప్రస్తుతం నీటి మట్టం క్రమంగా తగ్గుతున్నప్పటికీ,పొలాల్లో ఇంకా నీరు నిలిచిఉండటంతో పంటలు పూర్తిగా కోలుకునే అవకాశం తక్కువగా ఉందని వ్యవసాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.ఈ ఘటన రేగొండ మండలంలో వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం చూపిందని, రాబోయే రోజుల్లో రైతులకు ప్రభుత్వం ప్రత్యేక సహాయ ప్యాకేజీ ప్రకటించాలని స్థానికులు కోరుతున్నారు .









## ఫిబ్రవరి 12 న సమ్మె కు మేము సై అంటున్న ఆశాలు"

## మెడికల్ ఆఫీసర్ ఇందు ప్రియాంక కు సమ్మె నోటీసు"



సత్తుపల్లి,ఆర్ సి,ఫిబ్రవరి03(తెలుగుగళం)న్యూస్: ఫిబ్రవరి 12 న దేశవ్యాప్తశీగా కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరగనున్న దేశ వ్యాప్త సమ్మెలో మేము సైతం పాల్గొంటున్నామని సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని వేంసూరు మండల ఆశాలు తెలిపారు.లేబర్ కోడ్లు రద్దు కాకుంటే తమకు కనీస వేతనం వచ్చే అవకాశం లేదని మేము సమ్మె లో పాల్గొంటున్నామని తెలుపుతూ మంగళవారం మధ్యాహ్నశీ బోజన విరామ సమయంలో సమ్మె నోటీసును సీఐటీయూ ఆధ్వర్యంలో మెడికల్ ఆఫీసర్ ఇందు ప్రియాంక కు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో:మల్లూరు చంద్రశేఖర్,అరుణ,స్వాతి,పుల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గడపగడపకు మున్సిపాలిటీ ఎన్నికల సందడి

## అవ్వ తాతలని కలుస్తూ ఓటు అభ్యర్థిస్తున్న కౌన్సిలర్ అభ్యర్థి

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షేక్ అజీజ్



తెలుగు గళం న్యూస్ మహబూబాబాద్ జిల్లా: మరిపెడ మున్సిపాలిటీ ఎన్నికల్లో ఇదొక్కసారి మీ అమూల్యమైన ఓటును వేసి ఆశీర్వదించండి అధికారం అంటే కుర్చీ కాదు అని ప్రజల మధ్యలో ఉండి ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ ప్రజల మధ్యలో ఉండేదే నాయకుడు అని కాంగ్రెస్ పార్టీ 12వ వార్డు అభ్యర్థి షేక్ అజీజ్ అన్నారు. మంగళవారం మరిపెడ మున్సిపాలిటీ 12వ వార్డులో ఇంటింట ప్రచారం నిర్వహించి ప్రజలతో మమేకమై అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలన్నారు. ప్రతి ఇంటిని తట్టి సమస్య పరిష్కరించడంమే దిశగా ముందుంటానే భరోసా కల్పిస్తూ అని కోరారు.

ప్రచారంలో జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి, యువ నాయకులు మాజీ సర్పంచ్ నూకల అభినవరెడ్డి, మాజీ ఎంపీటీసీ గంధసిరి అంబరీష గౌడ్,బుచ్చిరెడ్డి, గంధసిరి చోక్కం,వీరభద్రం,ఎండి అప్సర్,దేవరశెట్టి లష్మినారాయణ,గంధసిరి శ్రీనివాస్,గుండగాని ఉపేందర్,అశోక్ తదితరులు ప్రచారంలో జోరుగా ఇంటింటికి తిరిగి ఓటు అడుగుతూ అభ్యర్థించారు.

# భూపాలపల్లిలో టీఆర్పీ అభ్యర్థులకు బీ-ఫారాల పంపిణీ

## ఐదు వార్డులకు అధికారిక అభ్యర్థుల ప్రకటన





తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి: జయశంకర్ భూపాలపల్లి జిల్లా భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఐదు వార్డులకు గాను తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్పీ) అభ్యర్థులకు శుక్రవారం అధికారికంగా బీ-ఫారాలు అందజేశారు. టీఆర్పీ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు తీన్మార్ మల్లన్న ఆదేశాలు, రాష్ట్ర కమిటీ మార్గదర్శకాల మేరకు జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ అభ్యర్థులకు బీ-ఫారాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పార్టీ అభ్యర్థుల పేర్లను అధికారికంగా ప్రకటించారు. 10వ వార్డు అభ్యర్థిగా అవధూత కవిత,18వ వార్డు అభ్యర్థిగా గాజ వేణుగోపాల్,22వ వార్డు అభ్యర్థిగా కౌటం సౌమ్య,28వ వార్డు అభ్యర్థిగా ఇనుగాల ప్రణయ్ రాజ్, 29వ వార్డు అభ్యర్థిగా మామిడి శ్రీకాంత్ ఎంపికైనట్లు తెలిపారు.రవి పటేల్ మాట్లాడుతూ,తెలంగాణలో బహుజనుల ఆశలు, ఆకాంక్షలకు ప్రతినిధిగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ నిలబడుతోందని అన్నారు. గతంలో ఎన్నికల సమయంలో ఇతర పార్టీల కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండేదని, నేడు మన పార్టీ నుంచే బహుజన వర్గాల అభ్యర్థులకు బీ-ఫారాలు అందజేయడం గర్వకారణమని పేర్కొన్నారు.బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు చెందిన టీఆర్పీ పార్టీ అభ్యర్థులను ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. భూపాలపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి టీఆర్పీ పార్టీ అభ్యర్థులు ప్రజల పక్షాన నిలబడి నిజాయితీగా, పారదర్శకంగా పనిచేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుధ్యం, తాగునీరు, రహదారులు, వీధిదీపాలు వంటి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు ఎస్‌పీకే సాగర్, జిల్లా ఉపాధ్యక్షుడు ఇనుగాల ప్రణయ్ రాజ్, జిల్లా నాయకులు సంతోష్, శ్రీకాంత్, సిద్దు, జస్వంత్, కోటేష్, ఇతర నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభ్యర్థులు మరియు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గ్రామీణ విద్యార్థులలో సృజనాత్మకతకు రెక్కలు

## మడ్తపల్లి ప్రభుత్వ పాఠశాల లో ప్రథమ్ సంస్థ రెండు రోజుల విజువల్ ఆర్ట్స్ శిక్షణ







తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి రేగొండ: జయశంకర్ భూపాలపల్లి జిల్లా,రేగొండ మండలం మడ్తపల్లి గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మడ్తపల్లిలో ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రెండు రోజుల విజువల్ ఆర్ట్స్ శిక్షణ కార్యక్రమం విద్యార్థుల్లో విశేష ఉత్సాహాన్ని నింపింది.గ్రామీణ ప్రాంతాల్లోని పిల్లలలో సృజనాత్మకతను వెలికి తీయడం, వృత్తి నైపుణ్యాలను పెంపొందించడం, భవిష్యత్ అవకాశాలకు దారితీయడం అనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.బెంగళూరు నుంచి వచ్చిన విజువల్ ఆర్ట్స్ నిపుణుడు కృష్ణమూర్తి విద్యార్థులకు ప్రాయోగిక పద్ధతుల్లో శిక్షణ అందించారు. రంగుల వినియోగం, చిత్రలేఖనం, ఆకృతుల రూపకల్పన, భావ వ్యక్తీకరణ, సృజనాత్మక ఆలోచనల రూపాంతరం వంటి అంశాలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు.తరగతిలో సాధారణంగా పుస్తకాలకే పరిమితమయ్యే విద్యార్థులు, ఈ శిక్షణలో తమ ఆలోచనలను బొమ్మల రూపంలో వ్యక్తపరచడంతో వారి ఆత్మవిశ్వాసం మరింత పెరిగిందని ఉపాధ్యాయులు తెలిపారు.ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ క్రియేటివిటీ క్లబ్ కోఆర్డినేటర్ శ్రీహరి సింగ్ మాట్లాడుతూ, గ్రామీణ విద్యార్థులు కూడా నగరాల విద్యార్థులతో సమానంగా ప్రతిభను ప్రదర్శించగలరని ఈ కార్యక్రమం నిరూపించిందన్నారు.జిల్లా కోఆర్డినేటర్ బాబు మైస, క్లస్టర్ హెడ్ పి. సంతోష్, వాలంటీర్ గోపాల్ రెడ్డి తదితరులు విద్యార్థులను ఉత్సాహపరిచి,భవిష్యత్తులో మరిన్ని నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.రెండు రోజుల శిక్షణ ముగిసిన అనంతరం ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ తరఫున పాఠశాలకు ఒక కంప్యూటర్‌ను బహూకరించడం విశేషం.ఈ కంప్యూటర్ ద్వారా విద్యార్థులు డిజిటల్ విద్యలో అడుగుపెట్టి, ఆన్‌లైన్ విద్యా వనరులను వినియోగించుకునే అవకాశం లభిస్తుందని పాఠశాల యాజమాన్యం అభిప్రాయపడింది. గ్రామీణ ప్రాంతాల్లో సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించడంలో ఈ దానం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సూరం లక్ష్మి మాట్లాడుతూ,విజువల్ ఆర్ట్స్ ద్వారా పిల్లలలో సృజనాత్మకత మాత్రమే కాకుండా, సమస్యలను పరిష్కరించే సామర్థ్యం,బృందంగా పనిచేసే నైపుణ్యం కూడా పెరుగుతుందని తెలిపారు.ప్రథమ్ సంస్థ చేస్తున్న సేవలు అభినందనీయమని,ఈ తరహా కార్యక్రమాలు నిరంతరం కొనసాగితే గ్రామీణ విద్యార్థుల భవిష్యత్తు మరింత ప్రకాశవంతమవుతుందని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం,గ్రామస్తులు కూడా పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.విద్యార్థులు తమ సృష్టించిన చిత్రాలను చిన్న ప్రదర్శనగా ఏర్పాటు చేయగా,తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు వాటిని వీక్షించి ఆనందం వ్యక్తం చేశారు.ఈ శిక్షణ ద్వారా విద్యార్థులు చదువుతో పాటు కళారంగం,డిజైన్,సృజనాత్మక రంగాల్లో కూడా తమ కెరీర్‌ను నిర్మించుకునే దిశగా ప్రేరణ పొందారని పలువురు అభిప్రాయపడ్డారు.గ్రామీణ విద్యాభివృద్ధికి ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ చేస్తున్న కృషి మరింత విస్తరించాలని, భవిష్యత్తులో మరిన్ని పాఠశాలల్లో ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు.ఈ కార్యక్రమం విద్యార్థుల జీవితాల్లో ఒక మైలురాయిగా నిలిచిందని,వారి కలలకు కొత్త దిశను చూపిందని వారు పేర్కొన్నారు.

# ముఖ్యమంత్రి భూపాలపల్లి పర్యటన ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ సమగ్ర పరిశీలన

## కొడవటంచ ఆలయం,సభా ప్రాంగణం,హెలిప్యాడ్,రోడ్లు,భద్రత, ట్రాఫిక్ ఏర్పాట్లకు ప్రత్యేక దృష్టి





తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి: ఈ నెల 8న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి భూపాలపల్లి జిల్లా పర్యటన నేపథ్యంలో జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఐపీఎస్ ఏర్పాట్లను సమగ్రంగా పరిశీలించారు.ముఖ్యమంత్రి కొడవటంచ ఆలయాన్ని సందర్శించి ఆలయ నిర్మాణ పనులను పరిశీలించనున్న నేపథ్యంలో, అక్కడ కొనసాగుతున్న నిర్మాణ పనులు, హెలిప్యాడ్, రహదారి సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లపై ఎస్పీ ప్రత్యేక దృష్టి సారించారు.మొదటగా కొడవటంచ ఆలయ పరిసర ప్రాంతాల్లో చేపట్టిన నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించిన ఎస్పీ,పనులు వేగంగా,నాణ్యతతో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఆలయానికి వెళ్లే ప్రధాన రహదారులు, ఉప రహదారులపై మరమ్మతులు, శుభ్రత, సూచిక బోర్డుల ఏర్పాటు, తాత్కాలిక అవరోధాల తొలగింపుపై స్పష్టమైన సూచనలు చేశారు. ముఖ్యమంత్రి వాహనాల రాకపోకలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా సాఫీగా ప్రయాణం జరిగేలా ముందస్తు ప్రణాళిక రూపొందించాలని పేర్కొన్నారు.అదేవిధంగా ఆలయ సమీపంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌ను పరిశీలించిన ఎస్పీ,భద్రతా వలయాల ఏర్పాటు,బారికేడింగ్, అత్యవసర సేవల ఏర్పాట్లు, అగ్నిమాపక వాహనాల సన్నద్ధతపై అధికారులతో చర్చించారు.హెలికాప్టర్ ల్యాండింగ్, టేకాఫ్ సమయంలో ప్రజలు, మీడియా, వాహనాలు నిర్దేశిత దూరంలోనే ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం భూపాలపల్లి పట్టణంలోని మంజూరు నగర్‌లో ఏర్పాటు చేయనున్న సభా ప్రాంగణాన్ని సందర్శించి స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. సభా వేదిక, ప్రజల కూర్చునే ఏర్పాట్లు, వీఐపీ గ్యాలరీ, మీడియా గ్యాలరీ, అత్యవసర వైద్య సేవల కేంద్రం, తాగునీటి సౌకర్యాలు, మరుగుదొడ్ల ఏర్పాటు వంటి అంశాలపై సంబంధిత శాఖల అధికారులకు సూచనలు చేశారు.వాహనాల పార్కింగ్ ప్రాంతాలను కూడా పరిశీలించిన ఎస్పీ, వీఐపీ వాహనాలు, ప్రజా వాహనాలు, మీడియా వాహనాల కోసం ప్రత్యేకంగా పార్కింగ్ జోన్లు కేటాయించాలని, ట్రాఫిక్‌ను మళ్లించే మార్గాలను ముందుగానే ప్రజలకు తెలియజేయాలని ఆదేశించారు.ట్రాఫిక్ సిబ్బంది, వాలంటీర్లు, సివిల్ డిఫెన్స్ బృందాలను మోహరించి ప్రజల రాకపోకలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని సూచించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. పోలీసు శాఖతో పాటు రెవెన్యూ, మున్సిపాలిటీ, వైద్య, విద్యుత్, అగ్నిమాపక, రవాణా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ప్రతి విభాగానికి బాధ్యతలు స్పష్టంగా కేటాయించి కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలని ఆదేశించారు.ప్రజల భద్రత, సౌకర్యమే ప్రధాన లక్ష్యంగా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని,ముఖ్యమంత్రి పర్యటన విజయవంతంగా జరిగేలా జిల్లా యంత్రాంగం సమష్టిగా కృషి చేయాలని ఆయన తెలిపారు.ఈ పరిశీలన కార్యక్రమంలో ఎన్ ఎస్ ఆర్ సంస్థలో అధినేత నాయినేని సంపత్ రావు,పోలీసు అధికారులు డీఎస్పీ సంపత్ రావు,గణపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ కరుణాకర్ రావు,చిట్యాల సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ మల్లేష్,గణపురం ఎస్సై రేఖ అశోక్, రేగొండ ఎస్సైలు రాజేష్,సాయి త్రిలోక్ నాథ్ రెడ్డి,రెవెన్యూ అధికారులు,మున్సిపల్ అధికారులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ గృహ లబ్ధిదారులు స్వప్న సాగర్ దంపతుల నూతన గృహ ప్రవేశాన్ని ప్రారంభించిన తోట గోవిందమ్మ రామారావు





తెలుగు గళం న్యూస్, ఖమ్మం పట్టణం / ఫిబ్రవరి 03, ఖమ్మం జిల్లా: ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 48 డివిజన్ వెంకటేశ్వర్ నగర్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన పేదవాడి సొంతింటి కళ ఇందిరమ్మ గృహ పథకంలో భాగంగా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అర్హుడై లబ్ది పొందిన స్వప్న సాగర్ దంపతులు వారి గృహప్రవేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డివిజన్ కార్పొరేటర్ తోట గోవిందమ్మ రామారావు లను ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తోట గోవిందమ్మ రామారావు దంపతులు పాల్గొని నూతన గృహ ప్రవేశానికి ఏర్పాటుచేసిన రిబ్బను స్వప్న సాగర్ లతో కలిసి కట్ చేసి వారికి ప్రత్యేక శుభాకాంక్షలు అభినందనలు తెలియజేసి వారినీ తమ కుటుంబ సభ్యులుగా సంబోధిస్తూ పుట్టింటి సాంప్రదాయంలో భాగంగా నూతన వస్త్రాలను, నగదు కానుకను అందించి ఆశీర్వదించారు. తదనంతరం నూతన గృహ లబ్ధిదారులు స్వప్న సాగర్ దంపతులు తల్లిదండ్రులతో సమానమైన తోట గోవిందమ్మ రామారావు దంపతులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసి వారిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తోటరామారావు మాట్లాడుతూ ప్రతి పేదవాడు కూడు, గుడ్డ నీడనిచ్చే ఇల్లును కోరుకుంటారని దానితో ప్రతి పేదవాడి జీవిత ఆశయం నెరవేరుతుందని దానిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన ఇందిరమ్మ గృహాల లో డివిజన్ నుంచి అనేకమంది పేదవారు ఉన్నప్పటికీ కొంతమందికే అవకాశం దక్కిందని ఇంకా అనేకమంది పేద కుటుంబాలు తమ సొంతింటి కలలను నెరవేర్చుకునే దిశలో ప్రభుత్వం అధికారులకు మొర పెట్టుకుంటున్నారని ఈ విషయంపై ప్రభుత్వం తగు ఆలోచన చేసి విడతల వారిగా నైనా మిగిలి ఉన్న లబ్ధిదారులు కూడా ఇందిరమ్మ ఇళ్ళను కేటాయించి పేదవాడి సొంతింటి కళను నెరవేర్చాలని మంత్రివర్యులను, అధికారులను కోరారు. ఈ నూతన గృహప్రవేశంలో డివిజన్ ఎక్స్ కౌన్సిల్ సభ్యులు వంగాల వెంకట్ డివిజన్ అధ్యక్షులు చేతి కృష్ణ యువ నాయకుడు తోట రమేష్ మైనారిటీ నాయకులు బాబా డివిజన్ బాధ్యుడు కిషన్ నాయక్, వేల్పుల శీను, చింటూ, రియాజ్ నిరంజన్, కునుపురి మహేష్, మధు, రవీందర్, లింగా రెడ్డి, ఆకుల సత్యం, రమణ,తోకల ప్రభాకర్ పాల్గొన్నారు.

# భూపాలపల్లి మున్సిపాలిటీకి కాంగ్రెస్-సీపీఐ-సీపీఐ(ఎం) కౌన్సిలర్ అభ్యర్థుల ప్రకటన

## 30 వార్డులకు అభ్యర్థుల ఎంపిక- సమన్వయంతో గెలుపు కోసం కృషి చేయాలి: ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి: జయశంకర్ భూపాలపల్లి జిల్లా భూపాలపల్లి మున్సిపాలిటీలోని 30 వార్డులకు గాను కాంగ్రెస్,సీపీఐ, సీపీఐ(ఎం) పార్టీల కౌన్సిలర్ అభ్యర్థులను అధికారికంగా ప్రకటించినట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్, సీపీఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజుకుమార్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు కలిసి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుంచి మీడియాకు ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పార్టీ అధిష్టానం ఆదేశాలు, సర్వేల ఆధారంగా ప్రజల్లో మంచి పేరు, పార్టీ పట్ల నిబద్ధత కలిగిన నాయకులను అభ్యర్థులుగా ఎంపిక చేసినట్లు తెలిపారు.నాయకులు,కార్యకర్తలందరూ సమన్వయంతో పనిచేసి అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ప్రకటించిన అభ్యర్థులందరూ ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండి,భూపాలపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేసే సామర్థ్యం కలిగిన వారని పేర్కొన్నారు.



30 వార్డులకు ప్రకటించిన అభ్యర్థులు ఇవే:

1వ వార్డు – బౌతు శోభ – రాజేష్
2వ వార్డు – బుర్ర కొమురయ్య గౌడ్
3వ వార్డు – ఎరవెల్లి జగపతి (అరుణ్) రావు
4వ వార్డు – ముంజాల రవీందర్ గౌడ్
5వ వార్డు – గంగసరం శ్రీనివాస్ (సిపిఐ)
6వ వార్డు – ఉడుత సరోజన – రాయమల్లు
7వ వార్డు – నూకల భూలక్ష్మి – చంద్రమౌళి (సిపిఐ)
8వ వార్డు – సోతుకు రమ – సమ్మయ్య
9వ వార్డు – అప్పం కిషన్ యాదవ్
10వ వార్డు – పుల్లూరి మంజుల – మాధవ రావు
11వ వార్డు – గురిజాల రవి
12వ వార్డు – ముత్యాల శ్యాం గౌడ్
13వ వార్డు – బడితెల వెంకటస్వామి
14వ వార్డు – మాకోటి శ్వేత – ప్రభాకర్
15వ వార్డు – అంబాల శ్రీనివాస్
16వ వార్డు – దాట్ల విజయ – శ్రీనివాస్
17వ వార్డు – బీర్తి కమల – మధునయ్య
18వ వార్డు – మూత సహదేవ్
19వ వార్డు – కురిమిల్ల శ్రీనివాస్
20వ వార్డు – ఇస్లావత్ రాజు నాయక్
21వ వార్డు – ధరావత్ శారద – సమ్మయ్య
22వ వార్డు – నమునూరి ప్రేమలత – రాజబాబు
23వ వార్డు – శిరుప స్వప్న – అనిల్
24వ వార్డు – వేముల జ్యోతి – శ్రీకాంత్ (సిపిఐ)
25వ వార్డు – పొనకంటి మేఘన – శ్రీనివాస్
26వ వార్డు – ఓరుగంటి రాధా – అయిలయ్య
27వ వార్డు – ఎర్రం అనుష – సతీష్ (సిపిఐ/ఎం)
28వ వార్డు – సోతుకు ప్రవీణ్ కుమార్ (సిపిఐ)
29వ వార్డు – పుల్ల మహేష్
30వ వార్డు – బొడ్డు అశోక్

ఈ ప్రకటన కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభ్యర్థులు మరియు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతామని నాయకులు తెలిపారు.

# మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం నీరు కార్చే ఆలోచనలు




తెలుగు గళం న్యూస్, గార్ల/ ఫిబ్రవరి 03, మహబూబాబాద్ జిల్లా: మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఈ యొక్క పథకాన్ని నీరు కార్చే ఆలోచనలు భాగంగా గాంధీ పేరు మీద ఉన్నటువంటి పేరును తొలగించి పట్టి స్థానంలో జి రాంజీ అనే పేరును ఈ మధ్యకాలంలో పార్లమెంటులో తీర్మానం చేయడం జరిగింది ఇట్టి పథకాన్ని కాలక్రమేనా పేదలకు దక్కకుండా చేయాలనే ఆలోచనలో భాగంగానే ఈ పేరును మార్చడం జరిగింది అందులో భాగంగానే పని దినాలను తగ్గించాలని ఆలోచనలో ఈ బీజేపీ ప్రభుత్వం చేస్తున్నటువంటి ప్రయత్నం ఇట్టి ప్రయత్నాన్ని గ్రామాలలో ఉన్నటువంటి కార్మికులు వ్యవసాయ కూలీలు వ్యతిరేకించాలని ఈ రోజున గార్ల మండలం గోపాలపురం లో వ్యవసాయ కూలీలను ఉద్దేశించి మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం సహా కార్యదర్శి వంగూరు పెద్ద వెంకటేశ్వర్లు పాల్గొని ప్రసంగించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఇమ్మడి గోవిందు పాల్గొన్నారు అట్లాగే ఈ యొక్క కార్యక్రమంలో ముఠామేస్త్రులు వ్యవసాయ కూలీలు పాల్గొని నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగింది

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన సర్పంచ్ జున్ను కనుకయ్య యాదవ్



తెలుగు గళం న్యూస్/ ఫిబ్రవరి 3: వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం,జమాల్ పురం గ్రామంలో కొల్లూరి సంపత్ మామ ఐన,రాధారపు బిక్షపతి ఆకస్మికంగా మృతి చెందడంతో కుటుంబ సభ్యులను పరామర్శించి,ఆర్థిక సహాయంఅందించిన సర్పంచ్ జున్ను కనుకయ్య యాదవ్. ఈ కార్యక్రమంలో గోదారి యాకయ్య, బండి సదయ్య, కారింగుల కిషన్, బండి సాయిలు, గోదారి సంపత్, భైరబోయిన సంపత్, లాదెల్ల సదయ్య, బండి కుమార్, మేరుగు నవీన్, బండి రాజ్ కుమార్, గోదారి రాజు, గోదారి నవీన్,బండి రాజు, బండి అనిల్, భైరబోయిన శ్రీను, గోదారి అజయ్, బండి వంశీ,తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ స్ పార్టీ అభ్యర్థులకు బీ ఫారాలు అందజేత



తెలుగు గళం న్యూస్ మహబూబాబాద్ జిల్లా: డోర్నకల్ నియోజకవర్గం, మరిపెడ మున్సిపాలిటిలో బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను ప్రకటించి, అభ్యర్థులకు బీ - ఫారం లను అందజేసిన మరిపెడ మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి మరియు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నవీన్ రావు ఆధ్వర్యంలో బీఫారాలు అందజేశారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఫారాలు తీసుకున్న అభ్యర్థులు నేటి నుంచి ప్రచారంలో పాల్గొని మరిపెడ గడ్డపై గులాబీ జెండా ఎగురవేయాలని బీఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావుకి మరిపెడ ను మున్సిపాలిటీ చేసినందుకు కానుకగా బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగరాలని వారికి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారికి బీఫారాలు అందజేశారు అందజేసిన అభ్యర్థుల వివరాలు

బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు

1. వార్డు - లునావత్ రవి
2. వార్డు - బానోత్ భద్రమ్మ శ్రీను
3. వార్డు - బానోత్ కిషన్
4. వార్డు- బల్లెం సురేష్
5. వార్డు - బోడ భాస్కర్
6. వార్డు - జాటోత్ కౌసల్య గణేష్
7. వార్డు - గుగులోత్ శోభారాణి
8. వార్డు - బానోత్ శిరీష నరేష్
9. వార్డు - గూగులోత్ గోరి రవి
10. వార్డు - బాదావత్ బేబీ శ్రీ రవి
11. వార్డు - లావుడియా సత్యవతి యుగంధర్
12. వార్డు - భయ్యా భిక్షం
13. వార్డు - గంట్ల సుజాత మహిపాల్ రెడ్డి
14. వార్డు - శ్రీరాముల రాములు
15. వార్డు - జాటోత్ బాలాజీ అభ్యర్థులకు బి ఫారాలు అందజేశారు.

## టేకుమట్లలో 'మిషన్ 10వ తరగతి' పోస్టర్ ఆవిష్కరణ



తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి టేకుమట్ల: టేకుమట్ల మండలంలోని కాల్వ శ్రీరాంపూర్ ప్రభుత్వ పాఠశాలలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ చేపట్టిన 'మిషన్ 10వ తరగతి' కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఘనంగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టేకుమట్ల ఎస్సై సుధాకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిడిరాల సుధాకర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ హాజరయ్యారు. కార్యక్రమంలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కాల్వ శ్రీరాంపూర్ బ్రాంచ్ మేనేజర్ బుర్ర అఖిల్, సేల్స్ ఎగ్జిక్యూటివ్ పూదరి శివప్రసాద్, బేతురాజు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించేందుకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ చేపట్టిన 'మిషన్ 10వ తరగతి' కార్యక్రమం అభినందనీయమని తెలిపారు. చదువుతోనే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని,ప్రతిభావంతులైన విద్యార్థులకు ఇటువంటి కార్యక్రమాలు గొప్ప ప్రోత్సాహమని పేర్కొన్నారు.ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మొత్తం రూ.2.2 కోట్ల నగదు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానానికి రూ.5 లక్షలు, ద్వితీయ స్థానానికి రూ.3 లక్షలు, ప్రతి జిల్లా టాపర్‌కు రూ.2 లక్షలు, 119 అసెంబ్లీ నియోజకవర్గాల టాపర్లకు రూ.1 లక్ష చొప్పున, అలాగే 612 మండలాల టాపర్లకు రూ.10 వేల చొప్పున నగదు బహుమతులు అందజేయనున్నట్లు వివరించారు.ఈ పథకం తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న, 2026 మార్చిలో జరిగే 10వ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు వర్తిస్తుందని తెలిపారు.

## వనమా ఇంటికి ఎలక్షన్ కోడ్ వర్తించదా..?

### మాజీ మంత్రి పుట్టినరోజు ఫ్లెక్సీలపై అధికారుల మౌనం

### కోడ్ వచ్చి వారం అవుతున్నా తొలగింపు లేదు

### సామాన్యులకేనా చట్టం..? పెద్దల వద్ద నిబంధనలు గాలికి..?



తెలుగు గళం న్యూస్ కొత్తగూడెం: మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల కోడ్ అమల్లో ఉండగానే మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు నివాసం వద్ద ఏర్పాటు చేసిన భారీ పుట్టినరోజు ఫ్లెక్సీలు రాజకీయ వర్గాల్లోనే కాక ప్రజల్లోనూ చర్చనీయాంశంగా మారాయి. ఎన్నికల నిబంధనలు అందరికీ సమానమని చెప్పే అధికారులు, ఈ వ్యవహారంలో మాత్రం మౌనం పాటించడంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి.ప్రధాన రహదారులపై స్పష్టంగా కనిపిస్తున్న ఈ ఫ్లెక్సీలు కోడ్ అమల్లోకి వచ్చి వారం రోజులు దాటినా తొలగించకపోవడం విమర్శలకు తావిస్తోంది. చిన్న పోస్టర్లు పెట్టిన వారిపై వెంటనే చర్యలు తీసుకునే యంత్రాంగం, ప్రభావవంతుల ఇళ్ల వద్ద మాత్రం నిశ్శబ్దంగా ఉండడం ఎన్నికల కోడ్ అమలుపై సందేహాలు రేకెత్తిస్తోంది.ఎన్నికల సమయంలో వ్యక్తి ప్రాచారం, ఆరాధనకు నిషేధం ఉండాల్సి ఉండగా, ఈ ఫ్లెక్సీలు నిబంధనల ఉల్లంఘన కాదా..? అనే ప్రశ్న ప్రజల్లో వినిపిస్తోంది. కోడ్ బలహీనులకు మాత్రమేనా..? ప్రభావశీలుల వద్ద అది సడలింపుగా మారుతుందా..? అనే ఆగ్రహం వ్యక్తమవుతోంది.ఈ అంశంపై స్పందించిన మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సుజాత, ఫ్లెక్సీలను వెంటనే తొలగిస్తామని తెలిపారు.అధికార యంత్రాంగం నిష్పక్షపాతంగా వ్యవహరించి ఎన్నికల నైతికతను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

## రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో డిగ్రీ పరీక్షలు వాయిదా

### ఫిబ్రవరి 17 నుంచి పునఃప్రారంభం

తెలుగు గళం న్యూస్ హైదరాబాద్ ఫిబ్రవరి 03: రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 11న మున్సిపల్ ఎన్నికలు నిర్వహించనున్న నేపథ్యంలో డా. బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం డిగ్రీ పరీక్షలను వాయిదా వేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు.వాయిదా పడిన డిగ్రీ మొదటి, రెండవ, మూడవ సంవత్సరాల వివిధ సెమిస్టర్ల పరీక్షలను ఈ నెల 17 నుండి మార్చి 10, 2026 వరకు నిర్వహించనున్నట్లు పరీక్షల నియంత్రణాధికారి ప్రొ. భోజు శ్రీనివాస్ తెలిపారు.పరీక్షలకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు పరీక్షకు మూడు రోజుల ముందు విశ్వవిద్యాలయ వెబ్ పోర్టల్ www.braouonline.in లో హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు అభ్యర్థులు తమ సంబంధిత అధ్యయన కేంద్రాలను లేదా విశ్వవిద్యాలయ వెబ్‌సైట్ www.braou.ac.in ను సంప్రదించవచ్చని తెలిపారు.

## మాజీ మంత్రి అంబటి రాంబాబు ఇంటిపై దాడి.. ఎమ్మెల్యే, ఆమె భర్త సహా 31 మందిపై కేసులు



ఏపీ న్యూస్, 03 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు ఇంటిపై జరిగిన దాడి ఘటనలో పోలీసులు కేసు నమోదు చేశారు. అంబటి రాంబాబు తన న్యాయవాది ద్వారా పట్టాభిపురం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, దాని ఆధారంగా మొత్తం 31 మంది టీడీపీ నాయకులు, కార్యకర్తలపై కేసులు నమోదయ్యాయి. ఫిర్యాదులో టీడీపీ కార్పొరేటర్ వేములపల్లి శ్రీరామ్ ప్రసాద్‌తో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు తన నివాసంపై దాడి చేసి కార్లు, ఫర్నిచర్‌ను ధ్వంసం చేశారని అంబటి రాంబాబు పేర్కొన్నారు. ఈ ఘటనకు సంబంధించి పట్టాభిపురం పోలీసులు బిఎన్ఎస్ సెక్షన్లు 127(2), 189(2), 324(4), 329(4), 351(2) తీ/ష 190 కింద కేసు నమోదు చేశారు. ఈ ఘటనలో గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి, ఆమె భర్త రామచంద్రరావుపై కూడా కేసులు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. దాడి ఘటనపై విచారణ ప్రారంభించిన పోలీసులు, సంబంధిత ఆధారాలను సేకరిస్తున్నారు.

ఇక, మరోవైపు, సీఎం చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో అంబటి రాంబాబును పోలీస్ కస్టడీకి అప్పగించాలంటూ నల్లపాడు పోలీసులు దాఖలు చేసిన పిటిషన్‌పై నేడు గుంటూరు కోర్టులో విచారణ జరగనుంది. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా అంబటి రాంబాబుపై పలు కేసులు నమోదయ్యాయి. కోర్టు పోలీస్ కస్టడీకి అనుమతిస్తే, ప్రస్తుతం రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్న అంబటి రాంబాబును విచారణ నిమిత్తం నల్లపాడు పోలీసులు గుంటూరుకు తీసుకువచ్చే అవకాశం ఉంది. ఈ పరిణామాలతో రాష్ట్ర రాజకీయాల్లో ఉద్రిక్తత నెలకొంది.

## జంతు కొవ్వుతో నూనె తయారీ.. నకిలీ నూనె గుట్టురట్టు!



ఏపీ న్యూస్, 03 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): ఏలూరులో నకిలీ నూనె తయారీ వ్యవహారం సంచలనం సృష్టించింది. జంతు కొవ్వుతో నూనె తయారు చేస్తున్న కేంద్రాలను విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు గుట్టురట్టు చేశారు. ఆదివారపు పేట, తంగేళ్లమూడి ప్రాంతాల్లో నిర్వహించిన దాడుల్లో భారీగా నకిలీ నూనెను స్వాధీనం చేసుకున్నారు.

అధికారుల సమాచారం ప్రకారం.. కబేళాల నుంచి సేకరించిన జంతు కొవ్వు, ఎముకలను మరిగించి వచ్చిన చమురుతో నూనె తయారు చేస్తున్న ముఠా కార్యకలాపాలు వెలుగులోకి వచ్చాయి. తయారు చేసిన నూనెను తక్కువ ధరకు మార్కెట్‌లో విక్రయిస్తూ అక్రమంగా లాభాలు ఆర్జిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. దాడుల్లో సుమారు 600 కేజీల జంతు కొవ్వుతో తయారు చేసిన నూనెను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అలాగే నూనె తయారీకి ఉపయోగిస్తున్న పరికరాలు, ముడిసరుకు పదార్థాలను కూడా జప్తు చేసినట్లు సమాచారం.

ఈ వ్యవహారంలో భాగంగా ఇద్దరు నకిలీ నూనె తయారీ దారులను పోలీసులు అరెస్ట్ చేశారు. మరికొందరు నిందితులు పరారీలో ఉన్నట్లు తెలుస్తోంది. వారిని పట్టుకునేందుకు పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ఇక అక్రమంగా నకిలీ నూనె తయారు చేసి విక్రయిస్తున్నందుకు సంబంధిత వ్యక్తులపై పోలీసులు క్రిమినల్ కేసులు నమోదు చేశారు. ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టే ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

## వామ్మో ఇంటి దొంగలు.. దుర్గగుడిలో ప్రతి రోజూ చేతివాటం..!




ఏపీ న్యూస్, 03 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): తెలుగు రాష్ట్రాల్లో కనక దుర్గమ్మ ఆలయం ప్రవితత గురించి తెలియని వాళ్లు ఉండరు. ప్రతి నిత్యం భక్తులు భారీగా ఇంద్రకీలాద్రిని దర్శించుకుంటారు. కృష్ణమ్మ వడిలో స్నానం చేసి నిష్టగా అమ్మవారికి పూజలు చేస్తుంటారు. తిరిగి ఇంటి వెళ్లి పోయిన తర్వాత ఎంతో భక్తి శ్రద్ధలతో దుర్గమ్మను కొలుచుకుంటారు. స్థానిక గుడుల్లోనూ జగన్మాతను కొంగుబంగారంగా పూజలు చేస్తుంటారు. ఇలా ఎంతో మంది భక్తులు దూరం నుంచి వచ్చి ఇంద్రకీలాద్రిపై ఉన్న అమ్మవారికి కానుకలు సమర్పించుకుంటారు.

అయితే కొందరు ఆలయ అధికారులు అమ్మవారి ఆలయం దగ్గరే ఉండి అపవిత్రమైన పనులు చేస్తున్నారు. అధికారులమనే విషయాన్ని కూడా మర్చిపోయి అమ్మవారికే శఠగోపం పెడుతున్నారు. దీంతో దుర్గ గుడి ఆలయం అధికారులపై విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి. అమ్మవారి ఆలయంలో దర్శనాల దందా జరుగుతోందని కొందరు భక్తులు ఆరోపిస్తున్నారు. అటు స్థానికుల కూడా అదే మాట చెబుతున్నారు. వీఐపీ , వీవీఐపీ దర్శనాల పేరుతో దుర్గ ఆలయంలో దందా నిర్వహిస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. అమ్మవారి ఆలయానికి బోర్డు మెంబర్సే గండి కొడుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. చైర్మన్ బొర్రా రాధాకృష్ణ ఆఫీస్ నుంచి రోజుకి 100 నుంచి 150 మంది వరకు అనధికార దర్శనాలు చేయిస్తున్నట్లు పలువురు భక్తులు ఆరోపిస్తున్నారు.

అయితే ఈ ఘటనపై ప్రభుత్వం స్పందించాలని అంటున్నారు. అమ్మవారి ఆలయంలో అపవిత్రమైన పనులు చేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని పట్టుబడుతున్నారు. అంతేకాదు ఈ అక్రమం వెనుక ఉన్న అసలు సూత్రదారులు, పాత్రదారులను గుర్తించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అలాగే నిందితుల నుంచి గుడికి పడిన గండిని రికవరీ చేయాలని కోరుతున్నారు. ఇప్పటికైనా నిందితులను గుర్తించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## కళ్ల ముందే కాలి బూడిదైన కారు



ఏపీ న్యూస్, 03 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): కొద్దిలో భారీ ప్రమాదం తప్పింది. కానీ కళ్లముందే కాలి బూడిదైంది. ఓ కారు అగ్నిప్రమాదం అక్కడున్న వారిందరిలో భయాందోళనలు కలిగించింది. ఈ ఘటన కడప జిల్లా మైదుకూరులో జరిగింది. ఓమినీ కారులో గ్యాస్ నింపేందుకు యజమాని ప్రయత్నం చేశారు. అది కూడా గ్యాస్ సిలిండర్ నుంచి ఫిల్ చేయబోయారు. ఇంతలో ఒక్కసారిగా మంటలు చెలగాయి. వెంటనే దట్టమైన పొగలు అలుముకున్నాయి. మరోవైపు అగ్ని కీలలు ఎగిసిపడ్డాయి. ఇంతలోనే కారు పూర్తిగా దగ్ధమైంది. ఫైర్ సిబ్బంది ఆర్పే లోపే కారు బాడీ తప్ప మిగిలినవన్నీ అగ్నికి ఆహుతయ్యాయి. అయితే అక్కడున్న వారు అప్రమత్తంగా వ్యవహిరంచారు. వ్యాన్ నుంచి మంటలు చెలరేగుతున్న సమయంలో అక్కడి దూరంగా వెళ్లిపోయారు. కారు నుంచి అగ్ని శకలాలు చల్లబడటంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. దీంతో పెను ప్రమాదం తప్పింది.

# సినిమా న్యూస్

## పాత పగ కొత్త యుద్ధం

### అంచనాలను పెంచుతున్న 'ధురంధర్ రివేంజ్' టీజర్




బాలీవుడ్ ఎనర్జిటిక్ స్టార్ రణవీర్ సింగ్, సెన్సేషనల్ డైరెక్టర్ ఆదిత్య ధార్ కలిసి చేసిన మ్యాజిక్ 'ధురంధర్'. స్పై యాక్షన్ థ్రిల్లర్‌గా వచ్చిన ఈ సినిమా బాలీవుడ్ రికార్డులను తిరగరాసింది. ముఖ్యంగా రణవీర్ స్టైల్, అక్షయ్ ఖన్నా విలనిజం మధ్య సాగే సీన్లు ఆడియన్స్‌కు పూనకాలు తెప్పించింది. ఇక ఇప్పుడు ఈ బ్లాక్ బస్టర్ మూవీకి సీక్వెల్‌గా 'ధురంధర్ రివెంజ్' రాబోతోంది. తాజాగా ఈ సినిమా టీజర్‌ను మేకర్స్ విడుదల చేశారు. టీజర్ చూస్తుంటే మొదటి భాగం ఎక్కడ ముగిసిందో, అక్కడి నుండే కథ మొదలైనట్లు కనిపిస్తోంది. రణవీర్ సింగ్ తన పాత పగను తీర్చుకోవడానికి ఎంత దూరం వెళ్లాడు.. యుద్ధం ఎలా చేశాడు అనేదే ఈ 'రివెంజ్' కథ.

విజువల్స్ చాలా గ్రాండ్‌గా ఉన్నాయి. ఆదిత్య ధార్ మేకింగ్ స్టైల్ మరోసారి అబ్బురపరుస్తోంది. బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ కూడా టీజర్‌కు హైలెట్‌గా నిలిచింది. పార్ట్ 1 లో అక్షయ్ ఖన్నా నటనకు ప్రేక్షకులు ఫిదా అయ్యారు. ఇక ఇప్పుడు సీక్వెల్‌లో వీరిద్దరి మధ్య సాగే సీన్లు మరింత క్రేజీగా ఉండబోతున్నట్లు టీజర్ హింట్ ఇస్తోంది. రణవీర్ మాస్ లుక్, అక్షయ్ ఖన్నా కోల్డ్ విలనిజం మధ్య వార్ ఈసారి నెక్స్ట్ లెవల్‌లో ఉండబోతోందని అర్థమవుతోంది. చివర్లో.. ఇది నూతన భారతదేశం.. సరిహద్దులు దాటి ఇంట్లోకి చొచ్చుకొచ్చి.. చంపుతుంది కూడా" అని రణవీర్ చెప్పిన డైలాగ్స్ ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. ఈ టీజర్ ప్రేక్షకుల్లో అంచనాలను పెంచుతోంది. కాగా.. ఈ సినిమాలో రణ్‌వీర్ సింగ్ సరసన సారా అర్జున్ హీరోయిన్‌గా నటిస్తోంది.

షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న ఈ మూవీ ఉగాది కానుకగా.. మార్చి 19న విడుదల కాబోతుంది. అదే రోజున కన్నడ స్టార్ యష్ నటించిన మోస్ట్ అవేటెడ్ పాన్ ఇండియా మూవీ 'టాక్సిక్' కూడా విడుదల తేదీని ప్రకటించింది. గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో నయనతార, కియారా అద్వానీ వంటి స్టార్స్‌తో వస్తున్న ఈ సినిమాతో రణవీర్ సింగ్ పోటీ పడాల్సి రావడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. రెండు భారీ బడ్జెట్ సినిమాలు ఒకే రోజున పోటీపడితే వసూళ్లపై ప్రభావం పడే అవకాశం ఉండటంతో, 'టాక్సిక్' విడుదల వాయిదా పడుతుందా లేదా అనేది ఇంకా సస్పెన్స్‌గానే ఉంది. ఈ క్రేజీ బాక్సాఫీస్ ఫైట్‌లో ఎవరు పైచేయి సాధిస్తారో చూడాలంటే మార్చి 19 వరకు వేచి చూడాల్సిందే.

## ఫేమ్ కోసం

### ఇలాంటి పోస్టులా..?



మలయాళ ఇండస్ట్రీ నుండి వచ్చి 'ఛాంపియన్' సినిమాతో తెలుగు ప్రేక్షకుల హృదయాలను గెలుచుకున్న యంగ్ సెన్సేషన్ బ్యూటీ అనస్వర రాజన్. 'విత్ లవ్'సినిమా ద్వారా అనస్వర మరోసారి తెలుగు బాక్సాఫీస్ వద్ద తన సత్తా చాటాలని చూస్తోంది. కాలేజీ బ్యాక్‌డ్రాప్‌లో సాగే ఈ స్వచ్ఛమైన ప్రేమకథలో అభిషన్ జీవింత్ హీరోగా పరిచయమవుతున్నాడు. ఈ చిత్రానికి మదన్ దర్శకత్వం వహించగా, సురేష్ ప్రొడక్షన్స్ పంపిణీలో గ్రాండ్‌గా విడుదల కాబోతోంది. ఈక్రమంలో.. తాజాగా, ప్రమోషన్స్‌లో పాల్గొన్న అనస్వర పలు ఫన్నీ కామెంట్స్ చేసి వివాదంలో చిక్కుకుంది.

షూటింగ్ సెట్‌లో తన సహనటుడు అభిషన్ జీవింత్‌తో కలిసి పనిచేసేటప్పుడు, ఆయనతో స్నేహం పెంచుకోవడానికి తాను మూగ దానిలా నటించానని అనస్వర సరదాగా చెప్పిన మాటలను వివాదాస్పదంగా చేస్తూ పలు వార్తలు రాస్తున్నారు. ఈక్రమంలో.. ఈ విషయంపై అనస్వర స్పందిస్తూ.. నవ్వుతూ చెప్పిన మాటల నుండి ఒకే ఒక్క లైన్ తీసుకుని దానిని భూతద్దంలో చూపించడం బాధాకరమని ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఇన్ స్టాగ్రామ్ పోస్ట్‌లో ఘాటుగా స్పందించింది. ముఖ్యంగా తాను అన్న మాటలను వక్రీకరించి, అవి ఏదో అహంకారంతో చేసిన వ్యాఖ్యల్లా చిత్రించడం దురదృష్టకరమని ఆమె పేర్కొన్నారు. కేవలం వెబ్‌సైట్లకు రీచ్ రావాలని లేదా వ్యూస్ పెంచుకోవాలని ఒక నటి గౌరవానికి భంగం కలిగించేలా వార్తలు రాయడం జర్నలిజం అనిపించుకోదని ఆమె ఘాటుగా విమర్శించారు.

సాధారణంగా తాను ఇటువంటి గాసిప్స్‌ను పట్టించుకోనని, కానీ ఈసారి తన వ్యక్తిత్వాన్ని తప్పుగా చూపిస్తూ తప్పుడు ప్రచారం చేస్తుంటే మౌనంగా ఉండటం సాధ్యం కాదని స్పష్టం చేశారు. "ఒక స్నేహపూర్వక వాతావరణంలో జోక్స్ వేసుకున్న మాటలను పట్టుకుని, వాటిని సీరియస్ స్టేట్‌మెంట్స్‌గా మార్చడం కరెక్ట్ కాదు. ఇది కేవలం ఫేమస్ అవ్వడం కోసం చేస్తున్న ప్రయత్నం మాత్రమే" అని ఆమె మండిపడ్డారు. తాను అనని మాటలను అన్నట్లుగా ప్రచారం చేస్తూ సోషల్ మీడియాలో నెగిటివిటీని సృష్టించడం వల్ల తనతో పాటు తన కుటుంబం కూడా ఎంతో మానసిక వేదనకు గురైందని ఆమె తన పోస్ట్‌లో ఆవేదన వ్యక్తం చేశారు. ఎదుగుతున్న క్రమంలో ఇటువంటి అడ్డంకులు సహజమే అయినప్పటికీ, బాధ్యతాయుతమైన మీడియా సంస్థలు వాస్తవాలను గ్రహించి వార్తలు రాయాలని కోరింది.

## అరుదైన జబ్బుతో పోరాడిన చిన్నారి

### ప్రాణాలు కాపాడిన శృతి హాసన్


మనం వెండితెరపై చూసే స్టార్లు నిజ జీవితంలో ఎలా ఉంటారో అని అందరికీ ఆసక్తి ఉంటుంది. కొందరు గ్లామర్‌కే పరిమితమైతే, మరికొందరు తమకున్న స్టార్‌డమ్‌ని తోటివారికి సాయం చేయడానికి వాడుతుంటారు. ఆ కోవలోకే వస్తుంది టాలెంటెడ్ బ్యూటీ శృతి హాసన్. తాజాగా ఒక అరుదైన జబ్బుతో చావుబతుకుల్లో ఉన్న ఓ చిన్నారి ప్రాణాలను కాపాడి, ఆ కుటుంబానికి దేవుడిలా అండగా నిలిచింది ఈ ముద్దుగుమ్మ.



'ఆళ్వి' అనే చిన్నారికి పుట్టుకతోనే ఎంఎస్‌ఎండీ అనే చాలా అరుదైన జన్యు సంబంధిత వ్యాధి వచ్చింది. పాపం ఆ పసిపాప పుట్టినప్పటి నుంచీ ఆసుపత్రుల చుట్టూ తిరగాల్సి వచ్చింది. అయితే 2025లో ఆ చిన్నారికి ఎముక మజ్జ మార్పిడి చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆ క్లిష్ట సమయంలో శృతి హాసన్ ఆ కుటుంబానికి కొండంత అండగా నిలిచింది. పాప పరిస్థితి సీరియస్ అయ్యి ఐసీయూలో ఉన్నప్పుడు, శృతి హాసన్ ఊరికే డబ్బు ఇచ్చి చేతులు దులుపుకోలేదు. స్వయంగా రంగంలోకి దిగి, బెస్ట్ డాక్టర్లతో మాట్లాడి పాపకు మెరుగైన వైద్యం అందేలా చూసింది. డాక్టర్ ధరణి, డాక్టర్ దివ్య వంటి నిపుణులను ఆ ఫ్యామిలీకి పరిచయం చేసి, ఆ పాప ప్రాణాలు దక్కేలా చేసింది. వైద్యంతో పాటు ఆర్థికంగా, మానసికంగా కూడా ఆ కుటుంబానికి ధైర్యాన్ని ఇచ్చింది.

ఇటీవల ఆ చిన్నారి ఆళ్వి తన పేరెంట్స్‌తో కలిసి శృతిని కలిసింది. ఆ సమయంలో శృతి ఆ పాపతో ఆడుకుంటున్న వీడియో చూస్తుంటే ఎవరికైనా కళ్లల్లో నీళ్లు తిరుగుతాయి. "మా పాప ఈరోజు బతికి ఉందంటే అది కేవలం శృతి గారి వల్లే" అంటూ ఆ తల్లిదండ్రులు ఎమోషనల్ అయ్యారు. శృతి ఆ పాప కోసం ఒక పెద్ద బిస్కెట్ ప్యాకెట్ తెచ్చి ఇస్తూ, తన సొంత ఇంటి మనిషిలా ఆదరించిందట.

## ఉస్తాద్ భగత్ సింగ్ ఊగిసలాట



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా, హరీష్ శంకర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్' పై అభిమానుల్లో భారీ అంచనాలున్నాయి. అయితే, ఈ సినిమా రిలీజ్ డేట్ విషయంలో మాత్రం క్లారిటీ రావడం లేదు. మేకర్స్ ఇదివరకే సమ్మర్‌లో రిలీజ్ చేస్తామని ప్రకటించారు. ఈ నేపథ్యంలో.. మార్చ్ 27 రావాల్సిన రామ్ చరణ్ 'పెద్ది' వాయిదా పడనుందని తెలుస్తుండగా.. అదే రోజు ఉస్తాద్ భగత్ సింగ్ రిలీజ్ చేయాలనే ఆలోచనలో ఉన్నారు మేకర్స్. నిజానికి, ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ కంప్లీట్ అయింది. పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ కూడా చివరి దశకు చేరుకుంది. ఇటీవలె డబ్బింగ్ వర్క్ కూడా మొదలు పెట్టారు.

త్వరలోనే పవన్ కళ్యాణ్ డబ్బింగ్ పూర్తి చేయనున్నారు. ఈ సినిమా అవుట్‌పుట్‌పై ఎక్కడా రాజీ పడకుండా మేకర్స్ జాగ్రత్తలు తీసుకుంటున్నారు. మొత్తంగా ఉస్తాద్ భగత్ సింగ్ రిలీజ్‌కు సిద్ధంగా ఉన్నట్టే. కానీ అధికారిక రిలీజ్ డేట్‌ను మాత్రం ప్రకటించలేదు. దీంతో.. డేట్ ప్రకటించడంలో ఆలస్యం వెనుక రకరకాలు చర్చ జరుగుతోంది. మార్చ్ నెలలో ఇతర పెద్ద సినిమాల రిలీజ్‌లు ఉన్నాయి. బాలీవుడ్ బ్లాక్ బస్టర్ మూవీ 'ధురంధర్' సీక్వెల్ మార్చ్ 19న రిలీజ్ అవుతోంది. యశ్ 'టాక్సిక్' కూడా అదే రోజు విడుదలవుతోంది. ఇలాంటి అంశాలన్నీ పరిశీలించిన తర్వాతే ఖచ్చితమైన తేదీని ఫిక్స్ చేయాలన్న ఆలోచనలో మేకర్స్ ఉన్నట్లు సమాచారం. మరోవైపు, పవన్ కళ్యాణ్ అభిమానులు మాత్రం అధికారిక ప్రకటన కోసం ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. మొత్తంగా, 'ఉస్తాద్ భగత్ సింగ్' సమ్మర్‌లో థియేటర్లలో సందడి చేయడం దాదాపు ఖరారైనప్పటికీ, రిలీజ్ డేట్ మాత్రం ఇంకా సస్పెన్స్‌గా కొనసాగుతోంది.

Printed and Published by Rayaparthi Bhanuprasad on be half Of Telugu galam
H.No: 1-6, Thammadapally-G, Guduru, PO: Thammadapalli 506316 , Jangoan , Telangana State,
Published at VARSHA PRUDHVI PUBLICATIONS & PRINTER GRAPHICS 3-63, Thanedharpalle, Ghanpur Station Mandal, Thanedharpalle 506143 Warangal ,Telangana State,
Rayaparthi Bhanuprasad TGTEL/25/A4366.